


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 31, జనవరి 2026 16 పేజీలు




# తనివి తీరా.. మొక్కులు



- సల్లంగా చూడాల సమ్మక్క తల్లి అంటూ మొక్కులు
- సమ్మక్క సారలమ్మ నామస్మరణతో మారుమోగిన గద్దెల ప్రాంగణం
- ప్రముఖుల రాకతో సామాన్య భక్తులకు తీవ్ర యిక్కట్లు
- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పణ
- కోటి దాటిన వనదేవతలు చెంతకు వచ్చిన భక్తులు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** వన దేవత.. మన దేవత.. జన దేవత అంటూ అపార విశ్వాసంతో కోట్లాది భక్తుల హృదయాలను ఏకం చేస్తున్న మేడారం మహా జాతరకు దేశం నలుమూలల నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తజనం మేడారానికి తరలివచ్చారు. వెదురు కర్రలే దైవాలుగా.. గద్దెలే గర్భగుడులుగా.. కోట్లాది హృదయాలను ఏకం చేస్తున్న ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర భక్తి పారవశ్యంతో అట్టహాసంగా కొనసాగుతోంది.వెదురు కర్రలే దైవాలుగా, గద్దెలే గర్భగుడులుగా, పసుపు-కుంకుమలే వజ్రా భరణాలుగా, బెల్లమే నిలువెత్తు బంగారంగా, ఒడిబియ్యమే పర మాన్నంగా, చీర ముక్క-రైక బట్టలే సారెలుగా మారి తల్లులకు సమర్పించే ఈ అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం జాతర ప్రత్యేకత.

### భక్తులతో కిక్కిరిసిన జాతర ప్రాంగణం

సమ్మక్క తల్లి గద్దెపై ప్రతిష్టతో మేడారం జాతర నిర్వహణలో పరిపూర్ణత చేకూరింది. అంతకుముందే సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరారు. ఈ సందర్భంగాజాతర ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడుతోంది. ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. క్రమబద్ధంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో భక్తుల బారులు దర్శనానికి ఎదురుచూస్తుండగా, ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనాలు సజావుగా కొనసాగుతున్నాయి.జంపన్న వాగులో పుణ్యస్నానాలతో భక్తుల సందడి







2 లో..



2 లో..

## మేడారంలో వివిపిల తాకిడితో ఇబ్బంది పడ్డ భక్తులు

**క్యూ లైన్‌లో గంటల తరబడి నిరీక్షణ, అశ్వస్థకు గురైన భక్తులు**

**హన్మకొండ బ్యూరో, జనవరి 30, (ప్రభాతవార్త)**
భక్త జన దర్శనార్థం సమ్మక్క సారాలమ్మ లు శుక్రవారం మేడారం గద్దె లపై కొలువు దీరినారు. బుధవారం సారాలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపైకి వచ్చి భక్తుల దర్శనం కోసం కొలువు తీరారు. శుక్రవారం తల్లి కూతుర్ల దర్శనం కోసం మేడారం కు భక్తుల రా క ఒక్కసారి పెరిగింది. అదే సమయం లో వి ఐ పి ల రాక సైతం పెరిగింది. దీంతో భక్తులు అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్ లో గంటల తరబడి వేచి వుండాల్సి న పరిస్థితి నెలకొంది. గురువారం రాత్రి సమ్మక్క గద్దె చేరుకునే సమయానికి



16 లో..

## జనసంద్రమైన తల్లుల జన్మస్థలం

- అగ్రం పహాడ్ జాతరకు లక్షలాది మంది భక్తులు
- మూడవ రోజు పోటెత్తిపోతున్న భక్త జనం
- మేడారం చేరుకోలేని భక్తులు మినీ మేడారానికికు ప్రయాణం
- కంట్రోల్ చేయనంత తాకిడితో ఆగ్రహం పహాడ్ కు భక్తులు
- నిండైన పూనకాలతో హోరెత్తిన మినీ మేడారం

## తనివి తీరా మొక్కులు..

### (మొదటి పేజీ తరువాయి..)

నెలకొనగా, గద్దెల వద్ద భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

**భక్తుల రద్దీని నియంత్రిస్తున్న అధికార యంత్రాంగం**

భారీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాయి. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంతంగా తల్లుల దర్శనం చేసుకుంటున్నారు.వైద్య బృందాలు, వాలంటీర్లు అప్రమత్తంగా జాతర ప్రాంగణం అంతటా వైద్య బృందాలు అప్రమత్తంగా సేవలందిస్తున్నాయి. క్యూ లైన్ల వద్ద వాలంటీర్లు నిరంతరం భక్తులకు సహకారం అందిస్తూ జాతర నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. భక్తుల రద్దీని తట్టుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థంగా కొనసాగుతున్నాయి.

**వన దేవతల సేవలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు**

మేడారం మహా జాతరకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి సుమారు 500 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సేవలందిస్తున్నారు. సమ్మక్క–సారలమ్మ గద్దెల వద్ద, క్యూ లైన్లలో భక్తులకు సహాయం చేయడం, జంపన్న వాగు వద్ద సూచనలు ఇవ్వడం, తప్పిపోయిన భక్తులను శిబిరాలకు చేర్చడం వంటి సేవలతో వాలంటీర్లు జాతరలో కీలకంగా నిలుస్తున్నారు.

**ప్రముఖుల దర్శనాలతో సామాన్యులకు ఇక్కట్లు**

శుక్రవారం పలువురు ప్రముఖులు శ్రీ సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకుని, నిలువెత్తు బంగారం మొక్కులు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి,మాజీ గవర్నర బండారు దత్తాత్రేయ, టీపీసీసీ అధ్యక్షులు మీనాక్షి నటరాజన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమ్మవార్లను దర్శించుకున్నారు. మంత్రి శ్రీమతి సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ,

మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారాయణ, మల్లారెడ్డి అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ ప్రతినిధి గ్యారత్ వెన్ ఓవెన్, ట్రైన్ డి.ఎస్.పి అగర్వాల్, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దేవసేన,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్ గుండు సుధారాణి, సమ్మక్క–సారలమ్మలకు తులాభారం సమర్పించి తల్లులను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ట్రైనీ ఐపీఎస్ లు భక్తులను నిలువరించడంలో కొంత రేష్ గా బిహేవ్ చేశారని, సుదూర ప్రాంతాల నుంచి ఇక్కడికి విధులకి వచ్చిన కొందరు అధికారులు తమ కుటుంబ సభ్యుల సేవలోని తరించారనే టాప్ పబ్లిక్ లో ఉంది.

## మేడారంలో విఐపిల తాకిడితో ఇబ్బంది పడ్డ భక్తులు

### (మొదటి పేజీ తరువాయి..)

ఒకే సరి లక్షల మంది మేడారం చేరుకొన్నారు.ఆ అద్భుత గట్టాన్ని చూడాలని గద్దెల ప్రాంగణం భక్తులతో కిట కిట లాడింది. ఒక వైపు అప్పటికే అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్ లో భక్తులు,జంపన్న వాగు నుండి భక్తుల రాక, దర్శనం చేసుకొని తిరిగి ఇంటికి పోయే భక్తులు అంతా అయోమయం అయ్యింది.దీనికి తోడు శుక్రవారం ఉదయం నుండి వి ఐ పి ల రాకతో ఇంకా గందరగోళం నెలకొంది. సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, వర్ష దంపతులు సమ్మక్క సారలమ్మ వార్లను దర్శనం చేసుకుని మొక్కులు సమర్పించారు. అదే సమయం లో అమ్మ వార్లను దర్శించుకోవడానికి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, మరొకరుతెలంగాణ రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి,అలాగే మాజీ గవర్నర్ దత్తాత్రేయ,దర్శనానికి విచ్చేసి నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిలువత్తు బంగారం ఇచ్చారు. అదే సమయం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమ్మవార్లను దర్శనం చేసుకొన్నారు,హైడ్రా కమీషనర్ రంగనాథ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకొని మొక్కులు సమర్పించి నారు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇలా ఒక్క రోజే పదుల సంఖ్యలో వి ఐ పి లు అమ్మవార్ల దర్శనం చేసుకోవడం తో సాధారణ భక్తులు ఇబ్బందులకు గురి అయ్యారు.ప్రతి ఒక్క వి ఐ పి దర్శనం కోసం భక్తుల క్యూ లైన్ లో ఏదోరకంగా ఇబ్బందులకు గురైనారు.క్యూ లైన్ లో అశ్వాస్తకు గురై సృహ కోల్పోయారు.ప్రతి ఒక్క వి ఐ పి తల్లులకు బంగారం, మొక్కులు సమర్పించడం దానికి పోలీస్ యంత్రాంగం నానా హంగామా చేయడంతో సాధారణ భక్తులు, వి ఐ పి క్యూలైన్ భక్తులు ఇబ్బంది పడ్డారు.

# పోలీసా అయితే ఒకే..

### పోలీస్ కుటుంబాలకు తల్లుల దర్శనంలో రాచబాట

### ఇబ్బందులు పడ్డ సాధారణ భక్తులు

**మేడారం, ప్రభాతవార్త , జనవరి 30**

మేడారం సమ్మక్క, సారాలమ్మ జాతరలో పోలీసుల ఓవర్ యాక్షన్ కొనసాగుతునే ఉంది. తల్లుల దర్శనాల్లో పోలీసులు వ్యవహరిస్తున్న తీరుతో సాధారణ భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. శుక్రవారం తల్లులు ఇద్దరు గద్దెలపై ఉండటంతో దర్శనాలకు భక్తులు పోటెత్తారు. దీనితో గద్దెల వద్ద తీవ్రమైన రద్దీ నెలకొంది. భక్తులు పెద్దయెత్తున దర్శనాలకు వస్తుండటంతో... దర్శనాలు సాఫీగా జరిగేలా చూడాల్సిన పోలీసులు తమ సొంత పనులకు పని చెప్పడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు. పోలీసు కుటుంబాలకు పెద్ద పీట వేసిన ఖాకీలు... దర్శనాల్లో సాధారణ భక్తులను అటుంచి పోలీసుల కుటుంబాలకు రాచబాట వేయడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా బొడ్రాయి వద్ద శుక్రవారం ఉదయం డ్యూటీ చేసిన ఓ పోలీస్ సిఐ అధికారి అటువంటి అనుమతి లేకున్నా పోలీస్ కుటుంబాలకు అక్కడి నుంచి దర్శనం కల్పించడం చూసిన సాధారణ భక్తులు తమను సైతం పంపాలని ప్రాధేయపడిన పంపించక పోవడంతో భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు అదేపంథా కొనసాగిస్తూ సాధారణ భక్తులను విసిగించడంతో చేసేదేంలేక బారికేడ్లను దూసుకువెళ్లారు.

కలెక్టర్, ఉన్నతాధికారులు దర్శనాల్లో పోలీసులకు అవకాశం కల్పిస్తామని చెప్పిన కొంత మంది ఖాకీల ప్రవర్తనతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. శనివారం భక్తులు తల్లుల దర్శనం కోసం పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నం దున దర్శనాల్లో పోలీసులు భక్తులను ఇబ్బంది పెట్టకుండా ఉన్నతాధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# ఖమ్మం పర్యాటక భవిష్యత్తుకు దిశానిర్దేశం

**ఖిల్లా రోప్‌వే పనులపై మంత్రి తుమ్మల ఫోకస్**

**మంత్రి తుమ్మల తో భేటీ అయిన రోప్ వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీ.ఈ.ఓ రంజిత్ పక్రాసీ**

**పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, కమీషనర్ వల్లూరి క్రాంతి...**

**మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి తుమ్మల**

**రోప్ వే నిర్మాణం కోసం నిధులు విడుదల చేసి పనులు వేగవంతం అయ్యేలా చొరవ తీసుకోవాలని కోరిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం పర్యాటక రంగంలో మకుటంలా ఖిల్లా రోప్ వే నిర్మాణం**

**మంత్రి తుమ్మల..**

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:**

ఖమ్మం పర్యాటక రంగాన్ని కొత్త మలుపు తిప్పే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా భావిస్తున్న చారిత్రక ఖిల్లా రోప్‌వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరానికి పర్యాటక కేంద్రంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.శుక్రవారం హైదరాబాద్‌లో రోప్‌వే నిర్మాణ బాధ్యతలు చేపట్టిన రోప్‌వే సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఈఓ రంజిత్ పక్రాసీ మంత్రి తుమ్మలతో భేటీ అయ్యారు.



## పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుడదు

### విద్యార్థులు భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలి...

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 30 ప్రభాతవార్త:**

విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో సోహన్ అకాడమీ మరియు విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన "మీట్ ద కలెక్టర్" కార్యక్రమంలో మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా వారి చుట్టూ ఉండే అనేక రకాల సమస్యలకు సాంకేతికత ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని, ఆ పరిష్కారాలు ఆచరణ యోగ్యంగా ఉండి ఎవరైనా స్వల్ప పెట్టుబడితో తయారు చేసుకునే విధంగా ఉండాలని సూచించారు. ఇలా తయారు చేసే క్రమంలోనే శాస్త్రవేత్తలు ఆవిర్భవిస్తారని, వారే దేశ ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపగలుగుతారని పిల్లలకు ఉద్బోధించారు. పిల్లలు తయారు చేసిన వివిధ రకాల రోబోటిక్ ఎగ్జిబిట్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. రైతులు పంటలు పండించడానికి ఎదుర్కొనే సమస్యలు, ఇళ్లలో కోతుల సమస్యలు, దొంగల నుండి ఇంటిని రక్షి ంచుకోవడానికే అవసరమైన వ్యవస్థలు, ఇటువంటి నిత్య జీవిత సమస్యలకు ఆచరణ యోగ్యమైన పరిష్కారాలు కనుగొనాలని పిల్లలకు తెలిపారు. సోహన్ అకాడమీ వారు జిల్లాలోని గుర్తించిన 13 పీఎం శ్రీ పాఠశాలల్లో వర్క్ షాప్ లు నిర్వహించి పిల్లలకు రోబోటిక్స్ పై అవగాహన కల్పించడం నిజంగా అభినందనీయమని అన్నారు. సోహన్ అకాడమీ డైరెక్టర్ సహదేవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 32 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశామని, కానీ భద్రాద్రి జిల్లాలో లభించిన ఆదరణ ఏ జిల్లాలోనూ లభించలేదని దీనికి కారణమైన కలెక్టర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకంలో భాగంగా పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన పరికరాలను ఎలా వినియోగించాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు కూడా అవగాహన కల్పించిన సోహన్ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజ శేఖర్, సమ్మేళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, సోహన్ అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ సహదేవ్, మరియు వారి బృందం తో పాటు ఎన్నిక చేసిన 13 పీఎం శ్రీ పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ



**కొత్తగూడెం క్రైమ్, జనవరి 30 ప్రభాతవార్త:**

సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలం బొజ్జాయిగూడెం గద్దెలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను ఎస్పీ దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు, సీఐ సురేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ యువతికి తప్పని వేధింపులు

### ఇద్దరు యువకుల వేధింపులతో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య వరంగల్ కమిషనరేట్ పరిధిలో వెలుగు చూసిన ఘటన

పర్వతగిరి, వరంగల్ క్రైమ్ జనవరి 30 ప్రభాతవార్త





మహిళలపై వేధింపులు సామాన్యులకే కాదు పోలీస్ యువతులకు తప్పడం లేదు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అనిత అనే మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య ఘటన సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ జిల్లా పర్వతగురి మండలం సీత్య తండాకు చెందిన అనిత అనే మహిళా కానిస్టేబుల్ ను పెళ్లి చేసుకుంటానని నాలుగేళ్లుగా తొర్రూరు మండలం కొమ్మనపల్లి తండాకు చెందిన రాజేందర్ అనే దూరపు బంధువు వేధించేవాడు. డ్యూటీలో ఉండగా వీడియో కాల్ చేయాలని, వేరే ఎవరితో చనువుగా మాట్లాడవద్దని అనుమానిస్తూ వేదింపులకు గురిచేసేవాడు. రాజేందర్ వైఖరి నచ్చక అతనితో తమ కూతురు వివాహానికి అనిత తల్లిదండ్రులు నిరాకరించారు. ఈ క్రమంలో అనిత తన స్నేహితుడు జబ్బార్ లాల్ అనే వ్యక్తితో సన్నిహితంగా ఉంటుందని, తనను పెళ్లి చేసుకోవాలనే ఆలోచనలో ఉందని గుర్తించిన రాజేందర్ జబ్బార్ లాల్కు ఫోన్ చేసి, అనిత గురించి తప్పుడు సమాచారం ఇచ్చాడు. రాజేందర్ చెప్పిన మాటలు నమ్మి జబ్బార్ లాల్ అనితను వేధించడం మొదలు పెట్టాడు. కట్నం రూపంలో డబ్బులు ఇస్తేనే పెళ్లి చేసుకుంటానని జబ్బార్ లాల్ మరో కోణంలో వేధింపులకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన అనిత మనసు కలత చెంది రాజేందర్కు, జబ్బార్ లాల్ కు ఫోన్ చేసి మీ ఇద్దరి వల్ల నా జీవితం నా నాశనం అయిందని, చావే దిక్కని హెచ్చరించింది. ఇరువురు స్పందించక పోయేసరికి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడట్టు ప్రాథమిక ధర్యాప్తులో తెలింది. రాజేందర్, జబ్బార్ లాల్ ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## నేరాలు-దారుణాలు

## అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల దాడి

### ఆరు ట్రాక్టర్లు, ఆరుగురు డ్రైవర్లు పట్టివేత

రాజాపేట, జనవరి 30, ప్రభాతవార్త

రాజపేట మండలం రఘునాథపురం గ్రామ పరిధిలో అక్రమంగా వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న ఆరు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 29న, మధ్యాహ్నం 3:00 గంటలకు రఘునాథ పు రం గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల గణేష్ పోలీసులకు వ్రాతపూర్వక ఫిర్యాదు చేశారు. అదే రోజు మధ్యాహ్నం 1:00 గంటల సమయంలో తాను విధులు నిర్వర్తిస్తున్న సమయం లో రఘునాథపురం గ్రామ సమీపంలోని వాగులో అక్రమంగా ఇసుక తరలింపు జరుగుతోందని విశ్వసనీయ సమాచారం అందిందని ఆయన పేర్కొన్నారు. సమాచారం అందుకున్న వెంటనే గణేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పల్లెపాటి నర్సింహులుతో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని అక్కడ వాగులో ఆరు ట్రాక్టర్లు ఇసుకను నింపుకుంటూ ఉండటం గమనించాని, వెంటనే వాటిని అదుపులోకి తీసుకుని డ్రైవర్లను అనుమతి పత్రాలు చూపించాలని కోరగా, ఎవరూ సరైన అనుమతులు చూపలేకపోయారని తెలిపారు. పోలీసుల విచారణలో డ్రైవర్లు తమ వివరాలను వెల్లడించిన ప్రకారం అందులో బాల్దె సిద్దులు, ఎర్ర కార్తిక్, జంగిలి ప్రవీణ్, వడ్లకొండ పరమేష్, గుజరాతి శ్రీరామ్, కొమ్ము మనోజ్ లుఅనే ఆరుగురు డ్రైవర్లు ఉన్నట్లు తేలింది.



వీరంతా స్వరాజ్ కంపెనీకి చెందిన ట్రాక్టర్లతో అక్రమంగా వాగు ఇసుకను రవాణా చేస్తున్నట్లు గుర్తించారు., డ్రైవర్లు పరమేష్, శ్రీరామ్, మనోజ్ లు తమ ట్రాక్టర్ యజమానులైన మధు, శ్రీకాంత్, ఉమామహేష్ ఆదేశాల మేరకే ఇసుక రవాణా చేస్తున్నామన్నారు. ఇసుకతో నిండిన ట్రాక్టర్లను, డ్రైవర్లను పోలీస్ స్టేషన్కు తరలించి, ప్రభుత్వ అనుమతి లేకుండా వాగు నుంచి ఇసుక అక్రమంగా తరలించినందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కార్యదర్శి గణేష్ కోరారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గాంధీజీ కన్న కలలు నెరవేర్చాలి

రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మా గాంధీజీ కన్నకలలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, దేశాభివృద్ధికి పల్లెలు పట్టుకొమ్మలని ఆయన చెప్పిన మాటలు అక్షర సత్యాలని రాజపేట ఉప సర్పంచ్ నమిల కేదారి గౌడ్ అన్నారు. శుక్రవారం రాజాపేట లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా మండల యువజన సంఘం అధ్యక్షులు నంగునూరు రాజు నారికేల సమర్పణ చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సందర్భంగా నమిల కేదారి గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మరో ముఖ్య అతిథులు మాజీ ఎంపీటీసీ బల్ల దామోదర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్ లు మాట్లాడుతూ ప్రపంచానికే మహాత్మా గాంధీ జీవితం ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్, దప్పు రాజు, మండల ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ బెజుగం శ్రీనివాసులు ఇమ్మడి నర్సింలు పుల్లూరు శ్రీనివాసులు ఉప్పల శ్రీనివాసులు బెజుగం చంద్రశేఖర్ గంగిశెట్టి రాజు ఉప్పల రమేష్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజు, ఏఎన్ఎం అనిత తదితరులున్నారు. ఈ సందర్భంగా సామూహిక ప్రతిజ్ఞ చేశారు. వర్ధంతి సందర్భంగా మౌనం పాటించి, ఆశయ సాధన కోసం పాలుపంచుకుంటామని నినాదాలు చేశారు.

**రఘునాథపురంలో ....** మండలం రఘునాథపురం గ్రామంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పట్టణ శాఖ అధ్యక్షులు రాజపేట మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఉప్పల సిద్ది లింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రఘునాథపురం పట్టణ ఆర్యవైశ్యులు గ్రామంలోని పెద్దలు నాయకులు వివిధ పార్టీల బాధ్యులు పాల్గొన్నారు.



### మల్లగూడెం కు రేషన్ షాప్ మంజూరి కోసం వినతి

రాజాపేట, జనవరి 30 ప్రభాతవార్త

రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామానికి రేషన్ షాప్ మంజూరి చేయాలని కోరుతూ శుక్రవారం సర్పంచి జెన్నపల్లి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసిల్దార్ వల్లపు ప్రదీప్ కు వినతి పత్రం వార్డు సభ్యులు, గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులు అందజేశారు. గ్రామంలో సుమారు 500 మంది జనాభా ఉన్నప్పటికీ నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాముకుంట గ్రామంలోని చౌక ధర దుకాణం నుండి బియ్యం తెచ్చుకుంటున్నట్లు , రోడ్డు సరిగ్గా లేకపోవడం వృద్దులు మహిళలు ఇబ్బందులు పడుతున్నట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి గొడుగు రాజు ఉపసర్పంచి రెడ్డబోయిన కవిత రాజు, కనకయ్య, రవీందర్ రెడ్డి, బ్రహ్మయ్య తదితరులు ఉన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రం పరిశీలించిన ఎలక్షన్ అబ్జర్వర్

ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త:



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల భాగంగా శుక్రవారం ఎలక్షన్ అబ్జర్వర్ ఎం. శ్రీనివాస్ నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా ఆర్వోలు, ఏఆర్వోలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీఓ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి , మేనేజర్ జగన్మోహన్ , ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సహకారంతో బహదూర్పేట అభివృద్ధి చేస్తా

ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్పేటను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, తనను ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అంగిడి ఆంజనేయులు కోరారు. తెలంగాణ రాష్ట్ర రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం 6వ వార్డు బహదూర్పేట కార్యాలయం నుండి భారీ జనసమీకరణతో ర్యాలీ నిర్వహించి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా బహదూర్పేటలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. బహదూర్పేటను ఆలేరు మున్సిపాలిటీ నుంచి విడదీసి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని, ఆ హామీ నెరవేరే వరకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇదే చివరి కౌన్సిలర్ ఎన్నికలు కావాలని అభిప్రాయపడ్డారు. తన ఎన్నికల గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, సిద్దిరాజు, కుర్ల నర్సింహులు,సిద్దులు, వట్టిపల్లి రాములు లక్ష్మణ్,పర్రె నరేష్, ఉతా పవన్, గజరాజు ప్రకాష్, శివ కుమార్,కర్రే సత్తయ్య, సారయ్య, అబ్బులు, మహిళా లు వట్టిపల్లి కవిత, కర్రే సత్తమ్మ, వస్పరి యాదమ్మ పాల్గొన్నారు.

### వీరారెడ్డిపల్లిలో ఎన్ఎస్ఎస్ క్యాంప్



తుర్కపల్లి, జనవరి 30 ప్రమాద వార్త

తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీనిధి కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపును నిర్వహించారు. సర్పంచ్ తునికి లక్ష్మీ రామ్ రెడ్డి మాట్లాడుతూ క్యాంపులో భాగంగా ప్రతి వార్డులో పరిశుభ్రత, అవేర్నెస్, మెడికల్ క్యాంపు, ప్లాంటేషన్, కాంపిటీషన్, ఇంటింటి సర్వే అని నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామంలో ఏడు రోజుల పాటు గ్రామంలో ఉంటూ గ్రామీణ ప్రజలతో మమేకమై ఆర్గానిక్ వ్యవసాయంపై ప్రత్యేక టీం తో అవగాహన సదస్సు, క్లీన్ అండ్ క్లీన్ ప్రోగ్రాంలో భాగంగా పరిశుభ్రతపై గ్రామ ప్రజలతో సదస్సును నిర్వహిస్తానని, గ్రామంలో ప్రజల జీవనశైలి పై సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రజల ఆరోగ్యంపై మెడికల్ క్యాంపు, విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు , ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నర్సింలు ,వార్డు సభ్యులు మన్నే మహేష్ నల్ల మహేష్ కనకరాజు నాగరాజు అనురాధ మాజీ సర్పంచ్ గోవిందు చారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ హెచ్ఎం సత్యం, ఏవో తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి రాంకుమార్ నాయక్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, నాయకులు పరశురాం,ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

కాటారం వార్త

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు

కాటారం, జనవరి 30, ప్రభాతవార్త

కాటారం మండల ఆర్యవైశ్య సంఘం మరియు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని హమాలి సంఘం వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పంపిణీ కార్యక్రమం అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు కలిసి పులిహోర ప్యాకెట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్ మాట్లాడుతూ.. దేశానికి గాంధీ చేసిన సేవలను, ఆయన అహింసా మార్గాన్ని కొనియాడారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ నడవాలని కోరారు.



అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని తెలిపారు. "సర్వజన హితం నా మతం" అంటూ అంతరానితనాన్ని, కలహాలను అంతం చేయడానికి జీవితం అంకితం చేసినవాడు. నిత్యం అహింసా మార్గంలో సత్యమే పరమావధిగా జీవించి, భారతావనికి స్వాతంత్రం సంపాదించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉపసర్పంచ్ కొండగొర్ల బానయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది నవీన్ కుమార్, కోశాధికారి దారం నంద కిషోర్, వాసవి క్లబ్ కాటారం అధ్యక్షుడు మద్ది కమల మనోహర్, ప్రధాన కార్యదర్శి అల్లాడి ఓం ప్రకాష్, కోశాధికారి మద్ది సంపత్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి తాత్కాలిక రద్దు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా యంత్రాంగం మొత్తం పురపాలక ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసునట్లు ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి యంత్రాంగానికి సహకరించాలని ఆయన సూచించారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యం

### మండలంలో అవగాహన కార్యక్రమాలు ప్రారంభం

కాటారం, జనవరి 30, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ) దాని పరిధిలోని అన్ని సబ్ సెంటర్ గ్రామాలలో మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ప్రజలకు వ్యాధి లక్షణాలు, చికిత్స పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎం. మోనిక మాట్లాడుతూ,.. ఫిబ్రవరి 13వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. కుష్టు వ్యాధి అనేది మైకో బ్యాక్టీరియా అనే సూక్ష్మ క్రిమి ద్వారా సంక్రమించే సాధారణ వ్యాధి మాత్రమేనని, ఇది వంశపారంపర్యం కాదని ఆమె స్పష్టం చేశారు. చర్మంపై ఎర్రని లేదా గోధుమ రంగులో పాలిపోయి నట్లు ఉండి, స్పర్శ లేని మచ్చలు కనిపిస్తే వెంటనే కుష్టు వ్యాధిగా అనుమానించి సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ వ్యాధిని ఏ దశలోనైనా బహుళ ఔషధ చికిత్స (ఎండీటీ) ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని ప్రజలకు భరోసా ఇచ్చారు. వైద్యాధికారులు డాక్టర్ మోనిక, డాక్టర్ వందన, నర్సింగ్ ఆఫీసర్ కృపావరం, ఫార్మసిస్ట్ రైజా సుల్తానా, ఎక్సే టెక్నీషియన్ మెర్సీ, ఆశా కార్యకర్తలు రాజేశ్వరి, లతా మరియు ఇతర వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించిన దామెర పోలీసులు

దామెర జనవరి 30, ప్రభాత వార్త..



దామెర పోలీస్ స్టేషన్ పరిధిలో గల కంఠాత్మకూర్ సమ్మక్క సారలమ్మ జాతర లో ఈ రోజు ఉదయం హసన్ పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన బండారి కిరణ్ కూతురు రష్మిక (2 సంవత్సరాల పాప) జాతర ప్రాంగణం లో తప్పిపోగా దామెర పోలీసులు గుర్తించి పాపను వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

## కాటారం మండలంలో బైక్ చోరీ

### ఛేదించిన కాటారం పోలీసులు

### నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ శ్రీనివాస్

కాటారం, జనవరి 30, ప్రభాతవార్త




మండలకేంద్రంలో ఈ నెల 28న జరిగిన స్ప్లెండర్ ప్లస్ బైక్ చోరీ కేసులో పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. మంత్రి రాజయ్య అనే హమాలీ కార్మికుడి బైక్‌ను దొంగతనం చేసిన వ్యక్తిని మహారాష్ట్రలోని వడిదేం గ్రామం నుంచి అరెస్ట్ చేశారు. ఘటన వివరాల ప్రకారం.. కాటారం మండలకేంద్రంలో జనవరి 28న మంత్రి రాజయ్యకు చెందిన స్ప్లెండర్ ప్లస్ బైక్ చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, సీసీ కెమెరాల ఫుటేజీను పరిశీలించారు. చోరిని గుర్తింపు కెమెరాల ద్వారా బైకును ఎత్తుకెళ్లిన వ్యక్తి మండల కేంద్రానికి చెందిన ఒకరితో మాట్లాడుతున్నట్లు తేలింది. సదరు వ్యక్తిని ప్రశ్నించగా, చోరు మహారాష్ట్రలోని వడిదేం గ్రామానికి చెందిన ఏరికిచెట్ల రాజమల్లుపోచం అని తెలిపాడు. అరెస్ట్, బైకు రికవరీతో పోలీసులు వడిదేం గ్రామానికి చేరుకొని, బైకుతో పాటు నిందితుడు ఏరికిచెట్ల రాజమల్లుపోచంను పట్టుకుని తీసుకువచ్చి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్ తెలిపారు.

## ఆహార భద్రత తనిఖీల్లో నకిలీ టీ పౌడర్ గుట్టురట్టు

ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 30

ఆత్మకూరు మండలం గూడెపాడ్ సెంటర్‌లోని యం యం మార్ట్‌లో ఆహార భద్రత అధికారుల తనిఖీల్లో నకిలీ టీ పౌడర్ విక్రయం వెలుగులోకి వచ్చింది. ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారే విధంగా తయారు చేసిన టీ పౌడర్‌ను ఈ మార్ట్‌లో విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్లు కృష్ణమూర్తి, మోనిక ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో సుమారు 40 కిలోల నకిలీ టీ పౌడర్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ టీ పౌడర్‌ను జుట్టుకు ఉపయోగించే రంగు పదార్థాలతో తయారు చేసినట్లు ప్రాథమికంగా తేలింది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన అధికారులు, నకిలీ టీ పౌడర్‌ను గుర్తించే సులభమైన పద్ధతిని వివరించారు. నీళ్లలో వేసిన వెంటనే రంగు మారే టీ పౌడర్ నకిలీదని, రంగు మారకపోతే అసలైనదని తెలిపారు. నకిలీ ఆహార పదార్థాల వినియోగం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశముందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, శాయంపేట ఎస్సై పరమేశ్వర్ దామర ఎస్సై కొంక అశోక్ పాల్గొనగా, కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టినట్లు సమాచారం.



## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడం దారుణం

### -పర్వతగిరి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు

పర్వతగిరి, జనవరి 30, ప్రభాతవార్త



పర్వతగిరి మండల కేంద్రంలో పర్వతగిరి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు శుక్రవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు సిట్ నోటీసులు రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఇవ్వడాన్ని పర్వతగిరి బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని పత్రిక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు పోలీస్ అధికారుల దగ్గర ఎలాంటి సాక్ష్యధారాలు లేకుండా కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం అనేది అనైతికమైనటువంటి పరిస్థితి తెలంగాణలో జరుగుతున్నటువంటి పరిపాలన వరాకాష్ట మేనిఫెస్టోలోఇచ్చినటువంటి హామీలు అమలు చేయనటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాన్ని వేధింపులకు గురి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రాన్నిసాధించిన టువంటి గొప్ప నాయకునికి 10 సంవత్సరాల అద్భుతమైన ప్రజాపాలన చేసినటువంటి కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం అనేది సిగ్గుచేటు. మున్సిపల్ ఎలక్షన్లు జరుగుతుంటే ప్రతిపక్షాన్ని వేధింపులకు గురి చేసేటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుంభకోణాల్లో మునిగిపోయింది. బెదిరించేకార్యక్రమం, యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టే కార్యక్రమం చేస్తున్నటువంటి కాంగ్రెస్ మీడియాను ప్రజలను పక్కదారి పట్టించడానికి జరుగుతున్న కుట్రలో ఇడితో సీఎం రేవంత్ రెడ్డి నోటీసులు కెసిఆర్ కు పంపించారని ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు తెలిపారు.

## పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందుండాలి

ధర్మసాగర్ జనవరి 30 (ప్రభాతవార్త ):



పోటీ ప్రపంచంలో విద్యార్థులు ముందుండాలి అని ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు ఉపన్యాసకులు ప్రశాంత్ అన్నారు. ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా 5వ రోజున ఉదయం యు.పి.ఎస్ ఎల్కుర్తి పాఠశాల ఆవరణలో చుట్టు పరిసర ప్రాంతంలో పచ్చదనం పరిశుభ్రత చేపట్టారు. పాఠశాలకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు పాఠశాల ఆవరణలో శుభ్రం చేశారు. మధ్యాహ్నం జరిగిన సమావేశంలో తెలుగు ఉపన్యాసకులు ప్రశాంత్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పోటీ ప్రపంచంలో తట్టుకునే విధంగా తయారు కావాలని అదేవిధంగా వివిధ స్థాయిలో ఉన్నటువంటి ఉద్యోగాల గురించి వివరించారు. వాలంటీర్స్ మిగతా విద్యార్థుల కంటే పోటీ ప్రపంచంలో తట్టుకొని ఉన్నతమైనటువంటి స్థాయిలో ఉద్యోగాలు పొందాలని మంచి అలవాట్లు అభిరుచులను ఏర్పరచుకోవాలని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉన్నతమైనటువంటి ఉద్యోగాలు పొందాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్ రాజ్ కుమార్ అధ్యాపకులు రాజేందర్ పాల్గొన్నారు.

## లక్క మారికాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

**చెన్నారావుపేట,జనవరి 30,ప్రభాతవార్త**





మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో లక్కవారి సంఘం నూతన కమిటీని సభ్యులు శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎరుకల రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా కొనుకటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కూస రవికుమార్‌లు ఎన్నికయ్యారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా గూడ కుమారస్వామి, కూస శ్రీను, రాజు, మధుకరుణాకర్, పెంతల రాజు, పెండ్లి కొమురెల్లి, మెడిద అశోక్, ముస్కు రాము, లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నికల్లో కుల పెద్దమనిషి కూస కుమార స్వామి, మండల అధ్యక్షులు కూస వెంకట్ రెడ, మాజీ అధ్యక్షులు పెండ్లి కుమారస్వామి, కుల పెద్దలు కూస రాజయ్య, పెండ్లి మల్లయ్య, గూడ రాజిరెడ్డి, అనుముల కుమారస్వామి, పెండ్లి రాజేందర్, గూడ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో దళితులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి:తహసిల్దార్




**చెన్నారావుపేట,జనవరి 30,ప్రభాతవార్త**

గ్రామాల్లోని దళితులను చిన్నచూపు చూడక తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తహసిల్దార్ మొహమ్మద్ అబిద్ అలీ అన్నారు. శుక్రవారం కోనాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ మైదం రాకేష్ అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడవద్దన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని . చిన్న చూపు చూసిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, హెచ్‌డబ్ల్యూ మల్లమ్మ, ఏపీఓ అరుణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, గిర్థావర్ రషీద్, జునియర్ సహాయకులు అంజాద్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ప్రమీల, గ్రామపంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## కుష్టు నివారణ కోసం సామూహిక ప్రతిజ్ఞ

**రాజాపేట జనవరి 30 ప్రభాతవార్త**

అంతర్జాతీయ కుష్టు నివారణ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రాజాపేట మండల కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజ్ సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలు నెరవేర్చాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత ఆశా వర్కర్ లక్ష్మీప్రసన్న, ఉప సర్పంచి నమిల కేదారి గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, టిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, రాజపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, వార్డు సభ్యులు గుర్రం శ్రవణ్ కుమార్, డప్పు రాజు, మండల ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం మాజీ అధ్యక్షులు జిల్లా నాయకులు బిర్రు శ్రీనివాసులు, బుడమ సత్యనారాయణ బెజుగం శ్రీనివాసులు ఇమ్మడి నర్సింలు పుల్లూరు శ్రీనివాసులు ఉప్పల శ్రీనివాసులు బెజుగం చంద్రశేఖర్ గంగిశెట్టి రాజు ఉప్పల రమేష్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మోసెస్ రాజు, ఏఎన్ఎం అనిత, ఆశా వర్కర్ లక్ష్మీప్రసన్న తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**తుర్కపల్లి, జనవరి 30 ప్రమాద వార్త**

ఫిబ్రవరి 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ ఆధ్వ ర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీ ఓ వెంకటేశ్వర్లుకు సమ్మె నోటీసు లు అందజేశారు . 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని అన్నారు .మోడీ అధికారం చేపట్టిన తర్వాత కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా మారి కార్మికులకు, కర్షకులకు వ్యతిరేకంగా వారి యొక్క చట్టాలను కాలరాస్తున్నారు .ఈ కార్యక్రమంలో వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు యూనియన్ మండల అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, పోతరాజు సత్యనారాయణ ,కోట ఆంజనేయులు, మహేష్ ,తోటి మల్లయ్య, గడ్డమీది లక్ష్మి, పాల్గొన్నారు

## భూముల రీ-సర్వే పైలెట్ గ్రామంగా కొడ్వటూరు



బచ్చన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త :

భూములను రీసర్వే చేయుటకుగాను బచ్చన్నపేట మండలం కొడవటూరు గ్రామమును పైలెట్ గ్రామంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం బచ్చన్నపేట తహశీల్దార్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ సందర్శించి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొడవటూరు గ్రామంలో రీ సర్వే క్షుణ్ణంగా చేయవలసిందిగా రెవెన్యూ, సర్వే ఆధికారులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శంకర్, ఎడి పి. బెన్‌షలోమ్ ఆర్. ఐ. యండి మున్నావర్, సర్వేయర్ నర్మద, జూనియర్ అసిస్టెంట్ యాకన్న, జిపివో సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారలమ్మ జాతర



**బచ్చన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త :**

సమ్మక్క సారలమ్మ జాతరను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. బచ్చన్నపేట మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులు ఘనంగా నిర్వహించగా ఎంపిడివో మమతబాయి ప్రజలతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచ్ గీస సందీప్ ఎంపిడివో స్వాగతం పలికారు. సమ్మక్క సారక్క జారతకు విజయవంతం అవడానికి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, గ్రామస్థులుకు ప్రత్యేక కృతజ్ఞతలు గ్రామ సర్పంచ్ గిస సందీప్ తెలియజేశారు.

## పెద్దపులి కోసం గాలింపు చర్యలు

**తుర్కపల్లి ,జనవరి 30 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలంలో గత వారం రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతుంది. శుక్రవారం తుర్కపల్లి మండలం కొండాపురం, వాసాలమర్రి గ్రామాల వద్ద మధ్య ఉన్న ఫారెస్ట్ లో ఫారెస్ట్ అధికారులు పెద్దపులి కోసం గాలింపు చర్యలను చేపట్టారు .ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గురువారం ఉదయం దత్తాయి పల్లి గ్రామం నుండి తిరుమలపురం మీదుగా కొండాపురం వరకు పెద్దపులి అడుగులు కనిపించాయని ,ఆ తర్వాత కనిపించడం లేదని అన్నారు. రెండు రోజులు నుండి అటవీశాఖ అధికారులు మొత్తం గాలింపు చర్యలను చేపట్టినట్లు తెలిపారు. కొండాపురం అనంతరం శ్రీనివాసపురం, ధర్మారం తర్వాత సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం పీర్లపల్లి అతిపెద్ద ఫారెస్ట్ లోకి వెళ్లి ఉండవచ్చని అన్నారు .రెండు మూడు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఆనవాళ్లు కనిపించిన ఫారెస్ట్ అధికారులకు ,పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శాలిని, బీట్ ఆఫీసర్లు శ్రీనివాస్, మల్లేశం పాల్గొన్నారు

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

**ఆలేరు, జనవరి 30, ప్రభాతవార్త :**

ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్‌పేట నుండి బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బహదూర్‌పేటలో పంపిణీ చేసిన ఇండ్ల పట్టాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. వారి వెంట మాజి మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజి కౌన్సిలర్ రాయపురం నర్సింహులు, వట్టిపల్లి మొగలి మల్లయ్య, కుండే సంపత్, పిలిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత శాంతి ఐక్యత చాటాలి



**నల్లబెల్లి,జనవరి 30, ప్రభాతవార్త**

నేటి యువత జాతిపిత మహాత్మా గాంధీ సూచించిన శాంతి ఐక్యతను నిరంతరం కొనసాగించి చాటాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీజి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నాటి భారత స్వాతంత్ర ఉద్యమానికి ఊతమిచ్చి అహింస సత్యాగ్రహం మార్గంలో పోరాటం చేసి స్వాతంత్ర ఏర్పాటుకు మార్గం చూపిన మహనీయుడని గాంధీజీని కొనియాడారు. ఆ మహానుభావుని పోరాటం దేశానికి శాంతి ఐక్యత సందేశం అందించారన్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం స్థాపించాలని నేటి యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెంతల కొమరారెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోతు చరణ్ సింగ్, దుంపల ఇంద్రారెడ్డి, బత్తిని మల్లయ్య, నాగరాజు, ఉపేందర్రెడ్డి, రఘు. మనోహర్, త్యాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి రెజ్లింగ్‌లో కస్తూరిబా బాలిక

**నల్లబెల్లి,జనవరి 30, ప్రభాతవార్త**



జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో మండల కేంద్రానికి చెందిన కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం బాలిక ఎంపికైనట్లు ప్రత్యేక అధికారి సునీత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత డిసెంబర్ నెల 1 తేదీ నుండి మూడవ తేదీ వరకు నిజాంబాద్ జిల్లాలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలలో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న గుమ్మడి మోక్షిత 50 కేజీల బరువు కేటగిరిలో రాణించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని ఆమె పేర్కొన్నారు. దీంతో జాతీయస్థాయికి ఈ బాలిక ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. శుక్రవారం నుండి మూడు రోజులపాటు దేశ రాజధాని ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో మోక్షిత పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మోక్షితకు పాఠశాల తరఫున శుభాకాంక్షలు తెలియజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటి. సుజాత ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది పరామర్శ



**చెన్నారావుపేట,జనవరి 30,ప్రభాతవార్త**

చెన్నారావుపేట మండల కేంద్రంలో మృతురాలి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యం సాంబయ్య తల్లి ముత్యం యాకమ్మ శుక్రవారం మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామాలు చేరుకొని ఆమె భౌతిక కాయని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీ జక్కా అశోక్, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, సొసైటీ డైరెక్టర్, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**-రాజీవ్ నగర్ కాలనీలో....**

చెన్నారావుపేట గ్రామ రాజీవ్ నగర్ కాలనీ పెద్ద బర్ల దేవదాస్ ఇటీవలే అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఆయనను, బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ డైరెక్టర్ జెంగిలి రాజు, బర్ల అరుణ, బిఆర్ఎస్ నాయకులు నర్మెట సాంబయ్య, సాదు నర్సింగరావు, జెంగిలి ఏషోబు, పందిర్ల రాజేందర్, మందుల సాగర్, బారేపాక నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరలో ఎస్ బీ ఐ సేవలు

**మంగపేట జనవరి30, ప్రభాతవార్త.**

మహా జాతర మేడారంలో ఎస్బిఐ వారి ఆధ్వర్యంలో డిజిటల్ బ్యాకింగ్ ప్రయోజనాలు, సైబర్ మోసాలపై విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు, మోసపూరితమైన ఫోన్ కాల్స్, మెయిల్స్, లింకులు ఓపెన్ చేసి తమ ఖాతాల్లో డబ్బులు ఖాళీ చేసుకోవద్దని, ఒక్క డబ్బులు కట్ అయిపోతే ఎలా ఫిర్యాదు చేయాలి అని అంశాలపై కళారూపాల ద్వారా ప్రజలకు వివరించారు, మేడారం జాతరలో ఎన్ఎస్ఎస్, లయన్స్ క్లబ్, వాసవి సేవా సంస్థ, రెడ్ క్రాస్, తదితర స్వచ్ఛంద సంస్థలు వారి పరిధిలో త్రాగు నీరు, ఆల్పాహారం, మాస్కులు, భక్తులకు అందిస్తూ తమ మానవత్వాన్ని చాటుకుంటున్నారు, ఈ జాతరలో ప్రత్యేకంగా అతిథుల కోసం టెంట్ సిటీని ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు, టెంట్ సిటీ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది, మహా జాతరలో విధులు నిర్వ




హించడానికి వచ్చిన వివిధ స్థాయి ఉద్యోగులకు ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణంలో ప్రత్యేక వసతి భోజనం బ్రేక్ ఫాస్ట్ డిన్నర్ ఏర్పాటు చేసి షిఫ్ట్ ల వారీగా ఉద్యోగులను వారికి కేటాయించిన ప్రదేశాలకు పంపడం జరుగు తుంది, ఈరోజు శ్రీ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం కోసం భక్తులు పోటేత్తే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా అధికారులు అంచనా ప్రకారం ఏర్పాట్లు చేశారు,

## మేడారం తడ్వాయి మధ్య 3గంటలకు పైగా ట్రాఫిక్ జామ్

**మంగపేట జనవరి30, ప్రభాతవార్త.**

మేడారం మహాజాతరలో అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా కనిపిస్తుంది. మంత్రులు సైతం ఎక్కడా పొరపాట్లు జరగవద్దని ప్రత్యేక శ్రద్ధాతో పనులు చూసుకుంటుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హారిస్తున్నారు. సమ్మక్క సరళమ్మ వానదేవతలను తనివి తీరా దర్శించుకుని తిరుగు ప్రయాణం లో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు తడ్వాయి మేడారం మార్గం మధ్యలో శుక్రవారం ఉదయం నుండి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచి పోయాయి మధ్యాహ్నం, సాయంత్రం అయినా అదే ట్రాఫిక్ జామ్ భక్తులు తాగడానికి నీళ్ల లేక, చిన్న పిల్లలు కూడా తీవ్ర ఇబ్బందులు



పడ్డారు. ఇది కేవలం అధికారుల విఫల్యం గా చెప్పవచ్చు. జాతర ముగియక ముందే అధికారులు చేతులెత్తే సినట్టు కనిపిస్తుంది

## వన దేవతల సేవలో ఎన్.ఎస్.ఎస్ వాలంటీరు

**మంగపేట జనవరి30, ప్రభాతవార్త.**



మేడారం మహా జాతర కు పెద్ద ఎత్తున జన సందోహం చేరుకుంటుంది. భక్తుల సేవలో అధికారులు, పోలీసులతో పాటు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు సైతం తమ వంతు ఉత్తమ సేవలు అందిస్తున్నారు. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ నుంచి సుమారు 500 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు జాతరలో సేవలు అందిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెల, వద్ద, క్యూలైన్లలో భక్తులకు సేవలు అందించడం జంపన్న వాగు వద్ద భక్తులకు సూచనలు ఇవ్వడం తప్పి పోయిన భక్తులను శిబిరాలకు చేర్చడం వంటి సేవలను జాతరలో అందిస్తున్నారు అని తెలిపారు.

## గుడుంబా పట్టివేత కేసు నమోదు

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 30:** మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గుడుంబా తరలిస్తున్న మహిళను అరెస్టు చేసి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు .ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఒక వ్యక్తి ఏటూర్ నాగారంకు గుడుంబా తరలిస్తు న్నారన్న సమాచారం మేరకు బస్ స్టాండ్ వద్ద తమ పోలీస్ సిబ్బంది .నాగలక్ష్మి, సుధాకర్ , మహేందర్ లతో వాహనాల తనిఖీ చేస్తుండగా ఒక మహిళా వద్ద 20 లీ. గుడుంబాను తరలిస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నామని , నిందితురాలి పేరు బానోత్ మోనిక భర్త చందు , వ.31 సం.లు , వృతి :కూలీ , గ్రామం రాంనగర్ , దుంపెల్లిగుడెం అని , కేసు నమోదు చేసినట్లు తెలిపారు .



## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నామినేషన్ల వెల్లువ

**దాఖలైన మొత్తం నామినేషన్లు 582**

**నల్గొండ టౌన్ జనవరి 30, ప్రభాత వార్త:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నామినేషన్ దాఖలు చివరి రోజు ఒక్కరోజే 414 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 48 డివిజన్లకు పోటీలో 334 మంది అభ్యర్థులు కాగా ఇప్పటివరకు మొత్తం 582 నామినేషన్లు దాఖలయ్యాయి.పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. .. భారత జాతీయ కాంగ్రెస్: 143,.. భారత రాష్ట్ర సమితి : 134.. భారతీయ జనతా పార్టీ : 123.. ఏఐఎంఐఎం : 17.. బహుజన సమాజ్ పార్టీ : 04.. భారత కమ్యూనిస్టు (మార్క్సిస్ట్) పార్టీ : 04 .. ఆప్ :01 .. ఇతర రిజిస్టర్డ్ పార్టీల నుంచి : 56 .. స్వతంత్ర అభ్యర్థులు : 100.. టిడిపి, వైఎస్సార్సీపీ నుంచి నామినేషన్లు లేవు... నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్రిముఖ పోటీగా మారుతున్న పరిస్థితి నెలకొండగా నామినేషన్లతో నల్లగొండ మున్సిపల్ రాజకీయాలు వేడెక్కుతున్నాయి.

## పట్టణంలో అక్రమంగా వేసిన షెడ్లను తొలగించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

**రామన్నపేట, జనవరి 30 ప్రభాతవార్త**



రామన్నపేట పట్టణంలోని స్థానిక సుభాష్ సెంటర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను శుక్రవారం స్థానిక సర్పంచ్ గరిక సత్యనారాయణ ఆధ్వర్యంలో పాలకవర్గం పాల్గొని తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు తాసిల్దార్ లాల్ బహుదూర్ సమక్షంలో ఈ అక్రమ నిర్మాణాలను తొలగించినట్లు తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ మోటి రమేష్, వార్డు సభ్యులు జాఢ సంతోష్, కొమ్ము రామస్వామి, గొరిగె శేఖర్, నాసర్, మాంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## మహా జాతర లో సింగరేణి రెస్క్యూ సేవలు

**మంగపేట జనవరి 30, ప్రభాతవార్త.**



మేడారం జాతరలో సమ్మక్క సారలమ్మ దర్శనార్థం రోజు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి తమ మొక్కలు చెల్లించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో జాతర లో సింగరేణి రెస్క్యూ సిబ్బంది అద్భుతమైన సేవలు అందిస్తున్నారు. సుమారు 40 మంది సింగరేణి రెస్క్యూ సిబ్బంది మూడు బ్యాచులుగా విడిపోయి గద్దెల ప్రాంగణంలో భక్తులు విసిరిన కొబ్బరి చిప్పలు, బెల్లం ఉండలు తగిలి గాయాలపాలైన వారిని గద్దెల ప్రాంగణంలో అనారోగ్యంతో అస్వస్థతకు గురైన భక్తులకు సహాయక చర్యలు అందిస్తూ వారిని ఆసుపత్రికి అంబులెన్స్ వద్దకు చేరుస్తున్నారు. ఈ సహాయక చర్యలు వలన భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి రెస్క్యూ సిబ్బంది ప్రతి మేడారం జాతర కు సేవలు అందించడం అనవాయితీగా వస్తుందని రెస్క్యూ సిబ్బంది వారు తెలిపారు.

## మేడారంలో అమ్మవారిని దర్శించుకున్న గవర్నర్ దంపతులు.

**మంగపేట జనవరి30, ప్రభాతవార్త.**





మేడారం మహాజాతరకు మొక్కులు చెల్లించు కోవడానికి పోటెత్తారు. అమ్మవార్లూ ఇద్దరూ గద్దెలపై ఉండటంతో మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు మధ్యాహ్నం 2.46 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మేడారం చేరుకున్నారు. వారికీ ఘనంగా స్వాగతం పలికిన మంత్రి సీతక్క, ఎం పీ బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర ప్రత్యేక అధికారులు ఉన్నత పోలీస్ అధికారులు పూలబొకే అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## మీ ఇంటి ఆడబిడ్డని అవకాశం ఇవ్వండి

**మిర్యాలగూడ, జనవరి 30 ప్రభాతవార్త** మిర్యాలగూడ మున్సిపాలిటీ 21వ వార్డు బాపూజీ నగర్ నుండి జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భూపతి విజయలక్ష్మి వేణు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపూజీ నగర్ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్నాననీ, మీ అందరి ఆశీస్సులు నాపై ఉండాలని అన్నారు. ఒక్కసారి అవకాశం ఇస్తే బాపూజీనగర్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జ్ పవన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం....

### 90 నామినేషన్లు దాఖలు

**నేరేడుచర్ల జనవరి 30 ప్రభాతవార్త** మున్సిపాలిటీ ఎన్నికల లో భాగంగానేరేడుచర్ల మున్సిపాలిటీకి జరగనున్న ఎన్నికలకు మొత్తం 90 నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు శుక్రవారం సాయంత్రం వెల్లడించారు. మున్సిపాలిటీలో మొత్తం 15 వార్డుల కుగాను తొలి రోజు ఒక్క నామినేషన్ రెండవ రోజు 37 నామినేషన్లు దాఖలు కాగా చివరి రోజు శుక్రవారం 52 నామినేషన్లు దాఖలయ్యాయి. 1వ వార్డుకు 4 నామినేషన్లు , 2 వ వార్డు 6, మూడవ వార్డుకు 7, నాలుగవ వార్డుకు 6, ఐదవ వార్డుకు 4, ఆరవ వార్డుకు 7,ఏడవ వార్డుకు 8, ఎనిమిదవ వార్డుకు 5, 9వ వార్డుకు 4, పదవ వార్డుకు 4, 11వ వార్డుకు 5, 12వ వార్డుకు , 8, 13వ వార్డుకు 6 , 14వ వార్డుకు 9 , 15వ వార్డుకు 7 నామినేషన్లు దాఖలు అయ్యాయి, బిజెపి పార్టీ నుండి 18 మంది, సిపిఐ ఎం నుండి 4, కాంగ్రెస్ పార్టీ నుండి 33 , బిఆర్ఎస్ పార్టీ 19 , టిడిపి పార్టీ 1 , ఇతర రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన పార్టీ నుండి 2 , ఇండిపెండెంట్ 13 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అత్యధికంగా 14 వ వార్డులో 9 నామినేషన్లు దాఖలు అయ్యాయి

# ప్రశాంతంగా ముగిసిన బార్ కౌన్సిల్ ఎన్నిక

### హుజూర్ నగర్ క్రైమ్, జనవరి 30, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల బార్ కౌన్సిల్ కార్యవర్గ నియామకానికి శుక్రవారం హుజూర్ నగర్ లో జరిగిన పోలింగ్ ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల అధికారి అంబటి శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్ నగర్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ లో 85 మంది పురుషులు, 7 మంది మహిళ న్యాయవాదులు మొత్తం 92 మంది న్యాయ వాదులు ఓటు హక్కును కలిగి ఉండగా వారిలో 92 మంది న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకోవటంతో నూటికి నూరు శాతం ఓట్లు పోలైనట్లు ఆయన తెలిపారు. పోలింగ్ పర్యవేక్షకులుగా నియమించబడిన ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్, కోర్టు సూపరింటెండెంట్ పానుగోతు సైదా నాయక్ ల పర్యవేక్షణలో జరిగిన ఈ పోలింగ్ ప్రక్రియకు తమకు పూర్తిగా సహకరించిన న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రామాలయంలో అధ్యయనోత్సవాలు

### హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ వేణు గోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో అధ్యయనోత్సవా ల లో భాగంగా శుక్రవారం ఉదయం పల్లకి సేవ, ఆయుర ప్రబంధ సేవ, చతుర్వే ద, గీతా రామాయణ, భాగవత ద్రవిడ వేద పారాయణం అలాగే సాయంత్రం పరమ పదోత్సవం అనంతరం నీరాజనం మంత్ర పుష్ప ములు, తీర్థ ప్రసాద విని యోగం నిర్వహించారు. శనివా రం స్వామి అమ్మ వార్లను పెళ్లి కుమారుడు, కుమార్తెలుగా ముస్తాబు చేసి ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకువెళ్లి పట్ట ణ పరిధిలోని ఫణిగిరి గట్టు వద్ద కు చేరుస్తారు. తదుపరి ఆల య బ్రహ్మోత్సవాలు ప్రారంభమ వుతాయని ఆలయ కార్యనిర్వా నాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమం లో స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసచార్యులు, ప్రధాన అర్చకులు నల్లార్ చక్రవర్తుల బదరి నారాయణ చార్యులు, జగన్నాథచార్యులు రంగభట్ట రాచార్యులు, నరసింహచార్యు లు, భాస్కరాచార్యు లు మురళీ కృష్ణమాచార్యులు, కోటా సూర్య ప్రకాష్ రావు, గుండా రమేష్, పొనుగు పాటి అశోక్, వెంకటేశ్వ రరావు, కాంతయ్య, పశ్య పిచ్చు మ్మ, వెన్న పద్మ, భారతమ్మ అత్యధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు

# విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం

### మఠంపల్లి. జనవరి 30 ప్రభాతవార్త.



మండలంలోని బకమంతులగూడెం తిరుపతమ్మ స్వామి దేవాలయం సమీపంలో ప్రధాన రహదారి పక్కన విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది దీనికి సంబంధించి స్థానికులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన షేక్ ఖాసిం వృత్తి రిత్యా లారీ డ్రైవర్ కావడంతో లారీ కి వెళ్ళాడు భార్య పనుల నిమిత్తం మఠంపల్లి రాగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఇంట్లో మంటలు వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది ఇంట్లో ఉన్న లక్ష, 50 వేల రూపాయలు ఇంట్లో సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి మంటలకు ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ పేలిపోయింది ఇంటికి చుట్టుపక్కల ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది స్థానికులు ఫైర్ ఇంజన్ కు సమాచారం ఇవ్వడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తాము పేద కుటుంబానికి చెందిన వారి మనీ ఇంట్లో ఉన్న డబ్బులు సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని నాలుగు లక్షల మేర నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన దొంతి రెడ్డి పద్మ

### హుజూర్ నగర్ టౌన్, జనవరి 30, ప్రభాతవార్త :



హుజూర్నగర్ పట్టణంలోని నాలుగో వార్డ్ కు చెందిన బి ఆర్ఎస్ పార్టీ మహిళా నాయకు రాలు మాజీ కౌన్సిలర్ అభ్యర్థి దొంతి రెడ్డి పద్మ శుక్రవారం సాయంత్రం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమక్షంలో హుజూర్ నగర్ క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దొంతి రెడ్డి పద్మకు కాంగ్రెస్ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశా మని అలాగే మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని అన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత ప్రాధా న్యత ఇస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, గూడెపు శ్రీనివాస్ మధిర ప్రతాపరెడ్డి, చిట్యాల అమర్ నాథ్ రెడ్డి, దాస నాగేశ్వరరావు, జెఎస్డి సైదులు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

### మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బండా నరేందర్ రెడ్డి



**భువనగిరి రూరల్ జనవరి 30 ప్రభాత వార్త** మున్సిపల్ ఎలక్షన్లలో గులాబీ జెండా ఎగరడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి బండ నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ మున్సిపల్ ఇంచార్జి బండ నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జి పైళ్ల శేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో సిపిఐ, సిపిఎం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీ సిపి ఎం ఒకటి, సిపిఐ ఒకటి,బిఆర్ఎస్ పార్టీ 28 అభ్యర్థులను ప్రకటించారు.మిగతా వార్డులకు సంబంధించిన అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,సీపీఎం,సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సి.ఆర్.పి. వ్యూహంతో మండల సమాఖ్యలకు బలం

### విజయవంతమైన శిక్షణ కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** జిల్లాలో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలును మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో సీనియర్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ (సీనియర్ సి.ఆర్.పి.) వ్యూహాన్ని విజయవంతంగా అమలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని 17 మండల సమాఖ్యల్లో ఆర్థిక, పాలనా వ్యవస్థలకు గట్టి బలం చేకూరింది.జిల్లాలోని ఆరుగురు అనుభవజ్ఞులైన సీనియర్ సి.ఆర్.పిలను



మూడు బ్యాచ్‌లుగా విభజించి, ప్రతి మండల సమాఖ్యను రెండు రోజుల పాటు క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్శనల సందర్భంగా సమాఖ్యల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించి, లోపాలను గుర్తించి, తగిన మార్గదర్శకాలు అందించారు.మండల సమాఖ్యలకు ఆర్థిక నిర్వహణ, బుక్ కీపింగ్, ఆడిట్ ప్రక్రియలు, పాలనా విధానాలు, ధరల నియంత్రణ, నిర్ణయాధికార వ్యవస్థలపై సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ద్వారా ఆర్థికపారదర్శకత పెంపొందించడంతో పాటు, సంస్థాగత సామర్థ్యాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం సెర్ప్ లక్ష్యాలకు అనుగుణంగా సాగింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా డి ఆర్ డి ఏ కార్యాలయంలో నిర్వహించిన డీబ్రీఫింగ్ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టి. నాగిరెడ్డి మాట్లాడుతూ,"సీనియర్ సి.ఆర్.పి. వ్యూహం ద్వారా మండల సమాఖ్యలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలన్నా రు.జిల్లా సమాఖ్యలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మండల సమాఖ్యల పనితీరులో స్పష్టమైన మెరుగుదల కనిపిస్తుందని జిల్లా యంత్రాంగం పేర్కొంది. రానున్న రోజుల్లో సమాఖ్యల ఆదాయ వృద్ధి, సభ్యుల భాగస్వామ్యం పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేసింది.

# మెరుగైన ఫలితాల కోసం ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు కృషి చేయాలి

### తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాత వార్త:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ



రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి డైరెక్టర్, సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య అన్నారు. శుక్రవారం జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్, సెక్రటరీ శ్రీకృష్ణ ఆదిత్య జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 2 నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, ఫిబ్రవరి 25 నుండి జరిగే వార్షిక పరీక్షలను సజావుగా, ఎలాంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచడంతో పాటు, వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, ప్రిన్సిపాల్స్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి. రమణి, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా డీసీసీ భవన్‌లో ఘన నివాళులు

## సర్వోదయ చరక సంఘటన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మీనాక్షి నటరాజన్

**జనవరి 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని పురస్కరించుకుని హనుమకొండ డీసీసీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు అయ్యూబ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు పాల్గొన్నారు. తొలుత హనుమకొండ జిల్లాకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ



సత్యం, అహింస, స్వదేశీ, సర్వోదయం వంటి సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్లాలనే ఉద్దేశంతో చరక అభ్యాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాంధీజీ ఆశయాలకు ప్రతీకగా ఉన్న చరకానికి నూలు వడకడం ద్వారా స్వావలంబన, స్వదేశీ భావన ప్రాముఖ్యతను నాయకులు ప్రజలకు వివరించారు. అనంతరం డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సర్వోదయ చరక సంఘటన్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ గారు మాట్లాడుతూ గాంధీ గారు సైద్ధాంతిక సిద్ధాంత విలువలను తెలిపేదే చరక అని తెలిపారు. ఈ చరక ద్వారా గాంధీ గారి ఆలోచనలను వ్యక్తపరచవచ్చు అని దూది నుంచి నూలు దారాన్ని ఎలా తీస్తామో సమాజంలో ఉన్న సమస్యలను వీడదానికి మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తుంది అని పేర్కొన్నారు. ఈ చరక మనిషిని మనిషిగా ప్రేమ, సత్యాన్ని కలుపుతుంది. ఇటువంటి గొప్ప కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలో జరుపుకోవడం అందులో గాంధీ వర్ధంతి రోజున నిర్వహించడం నాకు చాలా సంతోషంగా అనిపించిందన్నారు. ఇదే మహాత్మా గాంధీ కి ఇచ్చిన నిజమైన నివాళి అని, అతిగొప్ప శ్రద్ధాంజలి అని అన్నారు. గాంధీజీ చూపిన మార్గమే నేటి సమాజానికి దిశానిర్దేశకమని, ఆయన సిద్ధాంతాలను కేవలం మాటల్లో కాకుండా ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గాంధీ ఆశయాలను విధానంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకెళ్తోందని అన్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింస మార్గమే దేశానికి శాశ్వతమైన బలం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం, రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షులు దుద్దిళ్ల శ్రీనుబాబు, రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి లు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఇ.వి. శ్రీనివాస్ రావు, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్ రావు, జాతీయ కో ఆర్డినేటర్ పులి అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# మేడారంలో వివిపిల తాకిడితో ఇబ్బంది పడ్డ భక్తులు

## క్యూ లైన్ లో గంటల తరబడి నిరీక్షణ,అశ్వస్థకు గురైన భక్తులు

**హన్మకొండ బ్యూరో.జనవరి 30.(ప్రభాత వార్త)**

భక్త జన దర్శనార్థం సమ్మక్క సారాలమ్మ లు శుక్రవారం మేడారం గద్దె లపై కొలువు దీరినారు. బుధవారం సారాలమ్మ, గురువారం సమ్మక్క గద్దెలపైకి వచ్చి భక్తుల దర్శనం కోసం కొలువు తీరారు. శుక్రవారం తల్లి కూతుర్ల దర్శనం కోసం మేడారం కు భక్తుల రా క ఒక్కసారి పెరిగింది. అదే సమయం లో వి ఐ పి ల రాక సైతం పెరిగింది. దీంతో భక్తులు అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్ లో గంటల తరబడి వేచి వుండాల్సిన పరిస్థితి నెలకొంది. గురువారం రాత్రి సమ్మక్క గద్దె చేరుకునే సమయానికి ఒకే సరి లక్షల మంది మేడారం చేరుకొన్నారు. ఆ అద్భుత గట్టాన్ని చూడాలని గద్దెల ప్రాంగణం భక్తులతో కిట కిట లాడింది. ఒక వైపు అప్పటికే అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్ లో



భక్తులు, జంపన్న వాగు నుండి భక్తుల రాక, దర్శనం చేసుకొని తిరిగి ఇంటికి పోయే భక్తులు అంతా అయోమయం అయ్యింది. దీనికి తోడు శుక్రవారం ఉదయం నుండి వి ఐ పి ల రాకతో ఇంకా గందరగోళం నెలకొంది. సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, వర్ష దంపతులు సమ్మక్క సారలమ్మ వార్లను దర్శనం చేసుకుని మొక్కులు సమర్పించారు. అదే సమయం లో అమ్మ వార్లను దర్శించుకోవడానికి భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, మరొకరుతెలంగాణ రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి, అలాగే మాజీ గవర్నర్ దత్తాత్రేయ, దర్శనానికి విచ్చేసి నిలువెత్తు బంగారం సమర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిలువెత్తు బంగారం ఇచ్చారు. అదే సమయం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అమ్మవార్లను దర్శనం చేసుకొన్నారు, హైడ్రా కమీషనర్ రంగనాథ సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం చేసుకొని మొక్కులు సమర్పించి నారు దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఇలా ఒక్క రోజే పదుల సంఖ్యలో వి ఐ పి లు అమ్మవార్ల దర్శనం చేసుకోవడం తో సాధారణ భక్తులు ఇబ్బందులకు గురి అయ్యారు. ప్రతి ఒక్క వి ఐ పి దర్శనం కోసం భక్తుల క్యూ లైన్ లో ఏదోరకంగా ఇబ్బందులకు గురైనారు. క్యూ లైన్ లో అశ్వాస్తకు గురై సృహ కోల్పోయారు. ప్రతి ఒక్క వి ఐ పి తల్లులకు బంగారం, మొక్కులు సమర్పించడం దానికి పోలీస్ యంత్రాంగం నానా హంగామా చేయడంతో సాధారణ భక్తులు, వి ఐ పి క్యూలైన్ భక్తులు ఇబ్బంది పడ్డారు.

# ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరలో తొక్కిసలాట

## మహిళ భక్తురాలికి విరిగిన కాలు

**భీమదేవరపల్లి: జనవరి 30 (ప్రభాతవార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరలో తొక్కిస్తాడట జరిగింది. కొత్తపెల్లి కి చెందిన మామిడాల రాజేశ్వరి (65)మహిళ భక్తురాలకి క్యూలైన్లో ఒకసారిగా తోపులాట జరగడంతో భక్తురాలు కింద పడడంతో డాక్టర్ మోనిక రెడ్డి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది స్పందించి భక్తురాలికి వైద్య పరీక్షల నిమిత్తం అనంతరం మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ సహాయంతో వరంగల్ గాంధీ ఆస్పత్రికి తరలించారు.






# సమ్మక్క-సారలమ్మ ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళల ఉండాలి

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 30**



ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లో వెలసిన వనదేవతలు శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తల్లులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీస్సులతో పరకాల నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రాంతం మరింతగా అభివృద్ధి చెంది ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షి ంచారు. జాతర సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు.

# సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

**భీమదేవరపల్లి: జనవరి 30 (ప్రభాత వార్త)**



మినీ మేడారంగా పిలవడుతున్న ముల్కనూర్, కొత్తకొండ సమ్మక్క సారమ్మను, బిజెపి కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి దర్శించుకున్నారు. కార్య నిర్వహణ అధికారి ఆలయ చైర్మన్లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వనదేవతల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ముల్కనూర్ గ్రామంలో 44 సంవత్సరాల క్రితం స్థాపించిన వనదేవతలకు ఆశీర్వాదం తీసుకొని భక్తులువిశేష ఆదరణ పొందుతూ వనం నుండి జనంలోకి వచ్చిన వనదేవతలను దర్శించుకోవడానికి భారీ సంఖ్యలో భక్తులు రావడం సంతోషకరంగా ఉందని అన్నారు. కొత్తకొండ ను మండలం కావాలని స్వామివారిని ముక్కుకున్నానని, మండలం చేస్తే అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టి చుట్టుపక్కల గ్రామాలకు మండలం ఏర్పడడం వల్ల మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ముల్కనూర్, కొత్తకొండ చైర్మన్లు జక్కుల ఐలయ్య ,లక్ష్మ ణ్ నాయక్, సర్పంచులు జాలి ప్రమోద్ రెడ్డి, సిద్ధమల్ల రామరమేష్, ముల్కనూర్ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమార్ స్వామి గౌడ్, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో గాంధీ వేషధారణతో ఆకట్టుకున్న చిన్నారి

**ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 30**

ఆత్మకూరు: వనదేవతలైన సమ్మక్క సారక్క జాతరలో భక్తి వాతావరణం మధ్య గాంధీ వేషధారణలో వచ్చిన ఓ చిన్నారి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. చేతిలో కర్ర, సాదాసీదా నడకతో మహాత్మ గాంధీని తలపించేలా ఆ బాలుడు జాతర ప్రాంగణంలో దర్శనమిచ్చాడు. వేలాదిగా తరలివచ్చిన భక్తజనాల మధ్య ఆ బాలుడి రూపం అందరి దృష్టిని ఆకర్షించింది.



# జనసంద్రమైన తల్లుల జన్మస్థలం

**అగ్రం పహాడ్ జాతరకు**
**లక్షలాది మంది భక్తులు**
**మూడవ రోజు**
**పోటేత్తిపోతున్న భక్త జనం**
**మేడారం చేరుకోలేని భక్తులు మినీ మేడారంకు ప్రయాణం**
**కంట్రోల్ చేయనంత తాకిడితో**
**అగ్రహం పహాడ్ కు భక్తులు**
**నిండైన పూనకాలతో**
**హోరేత్తిన మినీ మేడారం**
**తల్లుల జన్మస్థలం కావడంతో**
**పెరుగుతున్న భక్తులు**

ఆత్మకూర్, వరంగల్ బ్యూరో జనవరి 30 ప్రభాతవార్త

సమ్మక్క జన్మస్థలమైన అగ్రం పహాడ్ (రాఘవ పురం )జాతరలో జనసంద్రం తో కిక్కిరిసి పోయింది. సమ్మక్క సారలమ్మ జాతర మూడవరోజు భక్తుల తాకిడి పెరిగింది. ఇసుక



పోస్తే రాలనంత జనం తల్లుల చెంతకు చేరుకున్నారు. మొక్కల కోసం కిలోమీటర్ల మేర భక్తులు క్యూ లైన్ లో నిలబడి బంగారం, ఒడి బియ్యం చేత పట్టుకొని తల్లుల చెంతకు భక్తులు చేరుకున్నారు. మేడారం వెళ్లలేని భక్తులంతా మినీ మేడారంగా ప్రసిద్ధి చెందిన అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతర కు భక్తులు పోటెత్తిపోయారు.

**పెరిగిన భక్తుల తాకిడి**

సమ్మక్క ఎక్కడ పుట్టింది అనే స్పష్టమైన ఆధారాలు అందుబాటు లో లేనప్పటికీ ఒక్కొక్క చోట ఒక్కో రకంగా ప్రచారం జరుగుతోంది. వీటితో పాటు హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్(రాఘవ పురం)లో సమ్మక్క పుట్టిందని జోరుగా ప్రచారంలో ఉంది. దానికి తగ్గట్టుగానే భక్తులు లక్షలాదిగా తరలి వస్తుంటారు. మేడారం చేరుకోలేని భక్తులు మినీ మేడారం అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు చేరుకొని ప్రతి సంవత్సరం లక్షలకొద్ది భక్తులు మొక్కులు చెల్లిస్తుంటారు. మొదటి, రెండవ రోజు కంటే మూడవ రోజు భక్తులు తండోప తండాలుగా తరిలి వచ్చారు. కంట్రోల్ చేయాలేనంతగా భక్తులు బస్సులు, కారులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు, ఎడ్ల బండ్లపై భక్తులు అగ్రంపహాడ్ కు పోటేత్తారు. దీనితో ఒక్కసారిగా మినీ మేడారం అగ్రం పహాడ్ పరిసర ప్రాంతాలు కిక్కిరిసి పోయే విధంగా జన సంద్రంగా జాతర పరిసర ప్రాంతాలు ఆహ్లాదాన్ని తలపించాయి. కోర్కెలు తీర్చే తల్లులు కావడంతో ఇసుక పోస్తే రాలనంత జనం తల్లుల చెంతకు చేరుకుని ఎదురు కోళ్ళతో భక్తులకు స్వాగతం పలుకుతున్నారు. నిలువెత్తు బంగారంతో ఒడి బియ్యంతో కిలోమీటర్ల మేర పెద్దలు, పిల్లలు గంటలు కొద్ది క్యూలైన్లలో నిలబడి భక్తులు సమ్మక్క సారలమ్మ పరవశం కోసం తల్లుల పాదాల చెంతకు చేరుకున్నారు. నిండైన పూనకాలతో సమ్మక్క సారలమ్మ తల్లులను పరవశం చేసుకొని కొలిచారు. గతంలో కంటే ఎన్నడు చూడ నంతగా భక్తులు అధిక సంఖ్యలో అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ జాతరకు చేరుకోవడం స్థానిక గ్రామాలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సమ్మక్క సారలమ్మ భక్తుల ను చూసి అధికారులు 50 లక్షల వరకు భక్తులు దాటవచ్చాని అంచనా వేస్తున్నారు.

# నేల ఆరోగ్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

గీసుగొండ ప్రభాతవార్త .

పాఠశాల నేల ఆరోగ్య కార్యక్రమం" (స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్)లో భాగంగా భారత ప్రభుత్వం 202526 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 5000 పాఠశాలల్లో ఈ కార్యక్రమం అమలు చేస్తుందని మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు పేర్కొన్నారు. దీనిని వ్యవసాయ , రైతుల సంక్షేమ శాఖ , పాఠశాల విద్య , అక్షరాస్యత విభాగం సహకారంతో నిర్వహిస్తోందని, స్థిరమైన వ్యవసాయ పద్ధతులు , భూమి సంరక్షణ కోసం 'నేల ఆరోగ్యం' యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థులలో అవగాహన కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం అని వ్యవసాయ అధికారులు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో 202526 సం: గాను 292 పాఠశాలల లక్ష్యాన్ని కేటాయించగా ఈ స్కీం క్రింద వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని వంచనగిరి (మోడల్ స్కూల్ )ఎంపికైందని ఈ



కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తరఫున పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి అన్నారు. 50 మంది విద్యార్థులను (5 బ్యాచ్‌లు, ఎస్ హెచ్ సి పోర్టల్‌లో నమోదు చెయ్యాలని ఇందుకు 7, 8, 9, 11వ తరగతి విద్యార్థులను మాత్రమే ఎంపిక చెయ్యాలని, పాఠశాల సైన్స్ టీచర్ ఇన్‌ఛార్జ్‌గా ఉండి మొబైల్‌లో ఖిసాయిల్ హెల్త్ కార్డుఖి యాప్‌ను డౌన్‌లోడ్ చేసి పాఠశాల సమీపంలోని రైతు పొలాల నుండి మట్టి నమూనాలను విద్యార్థులు సేకరించేలా చేసి మట్టి పరీక్ష , ఎరువుల సిఫార్సు కిట్‌ను ఉపయోగించి ఫలితాలను పోర్టల్‌లో నమోదుచేసే విధంగా చూడాలన్నారు. పోర్టల్ ద్వారా మట్టి నాణ్యతను బట్టి 6 రకాల పంటలకు అవసరమైన ఎరువుల సిఫార్సులతో కూడినకార్డుతయారవుతుంది. విద్యార్థులు రైతులకు ఖిమట్టి ఆరోగ్య కార్డుఖిను దానికి సంబంధించిన సలహాలను అంద చేస్తారు .అంతటితో ఈ కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు. అనంతరం కె.వి.కెమామూనూరు శాస్త్రవేత్త ఆర్. హర్ష వర్ధన్ రెడ్డి విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణ ఎలా చేయాలో ప్రాక్టికల్ గా పాఠశాల ఆవరణలో చూపించడం జరిగింది. స్కూల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక కిట్ ఉపయోగించి మట్టి శాంపుల్స్ విశ్లేశించి ఫలితాలు ఎలా రికార్డు చెయ్యాలో వివరించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి తీ. సునీత, సైన్స్ టీచర్ తీ. సుకధా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని గీసుగొండ మండల వ్యవసాయ అధికారి ఈ హరి ప్రసాద్ బాబు తెలిపారు.

# మహిళా కానిస్టేబుల్ అనితకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు

పర్వతగిరి, జనవరి 30, ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ, వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సీత్యతండా కు చెందిన మహిళా కానిస్టేబుల్ రామావత్ అనిత ఆత్మహత్య చేసుకొని మరణించగా శుక్రవారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ విషాద ఘటన పట్ల ప్రగాఢ సానుభూతిని



తెలియజేశారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, స్థానిక సర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ హేమ్లా నాయక్, సర్పంచ్లు చిటూరి శంకర్, గాడిపెల్లి మహేందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



**వరంగల్ వార్త**

# నామినేషన్ కేంద్రాల పరిశీలన

వర్ధన్నపేట/వరంగల్ జనవరి 30 ప్రభాతవార్త



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజు శుక్రవారం వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగుతున్న తీరును గమనించిన కలెక్టర్, అభ్యర్థులు వారి ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు, క్యూలైన్ల నిర్వహణ, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ల పనితీరును పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా, పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భనలో జిల్లా కలెక్టర్ వెంట అదరపు కలెక్టర్ జి సంధ్యారాణి, వరంగల్ ఆర్డీవో సుమ, వర్ధన్నపేట తాసిల్దార్ విజయ సాగర్, వర్ధన్నపేట స్పెషల్ ఆఫీసర్ రమేష్ తదితరులు ఉన్నారు.

# ఎస్సీ, ఎస్టీల పై వివక్షత చూపితే కఠిన చర్యలు

## -పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి

పర్వతగిరి, జనవరి 30, ప్రభాతవార్త



ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలను తక్కువ చేసి మాట్లాడ కూడదని, చులకన భావం వ్యక్తపరచరాదని, వారి పట్ల ఎలాంటి వివక్షత ప్రదర్శించకుండా అందర్నీ సమాన భావంతో చూడాలని, లేనిచో ప్రభుత్వపరమైన చర్యలు ఉంటాయని పర్వతగిరి తహసిల్దార్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం పర్వతగిరి మండలంలోని జమాల్ పూర్ గ్రామంలో స్థానిక సర్పంచ్ జున్ను కనకయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ సమావేశానికి తహసిల్దార్ ముఖ్యంగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తాసిల్దారు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న చదవకాశాలను ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాలలో సుస్థిరత సాధించాలని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ సభ్యులు కంజర్ల రవికుమార్ మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు చెందిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలనే దృఢ సంకల్పంతో రాజ్యాంగంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కులను అమలు చేసే దిశగా సోషల్ వెల్ఫేర్ కమిషన్ ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తుందని సూచించారు. పాఠశాల మరియు కళాశాల లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ఫ్రీ ఎడ్యుకేషన్ తోపాటు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ అవకాశాలను ప్రభుత్వం కల్పిస్తుందని తద్వారా ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజలు సతినియోగం చేసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిన కృషి చేయాలని కోరారు. ఇంకా గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ వర్గాల ప్రజల పట్ల వివక్షత, దౌర్జన్యాలు దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల వివేక్షిత నిర్మూలన కోసం ఎస్సీ ఎస్టీలు ప్రభుత్వం కల్పిస్తున్న చదవకాశాలను వినియోగించుకొని విద్యావంతులుగా ఎదిగినప్పుడే, కుల నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ భారతి, సెర్ప్ డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు గోలి కొమురయ్య దేవేంద్ర, స్థానిక ఉప సర్పంచ్, జిపిఓ, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు ఆశా అంగన్వాడి సెర్ప్, ఉపాధి హామీ క్షేత్రస్థాయి ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్ధవంతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చ. తప్పక పాటిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ర్యాలీలకు, వాహనాలకు, మైక్, ప్రచార సామాగ్రి ముద్రణ అనుమతులలో నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, అట్టి నకళ్ల ప్రతులను భద్రపర్చుటకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎన్నికల నోడల్, జోనల్ అధికారులతో సాధారణ పరిశీలకులు నర్సింహారెడ్డి, అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులు ఎంతోకీలకమని, ఎక్కాడా ఏ చిన్న పొరపాటుకు తావులేకుండా జాగ్రత్తగా వ్యవహరించి సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తితోపాటు అభ్యర్థులు నామినేషన్ల ఉపసంహరణ పూర్తయిన పిదప బ్యాలెట్ పేపర్ల ప్రింటింగ్‌కు, మెటిరీయల్ పంపిణీకి చేపట్టవలసిన చర్యలపై పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల విధులు కేటాయించిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ తప్పని సరిగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్, యం.సి.సి. బృందాలు



మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరుగకుండా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున యం.సి.సి. నోడల్ అధికారి దశలవారిగా నివేదికలను సమర్పించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘనపై ఏమైన ఫిర్యాదులు చేస్తే తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమీషనర్లు క్రమంతప్పకుండ అధికారులు, సిబ్బంది సమీక్షలు నిర్వహించుకోవాలని, పోలింగ్ నిర్వహించే సిబ్బందికి ర్యాండమైజేషన్ చేపట్టుటకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో తప్పని సరిగా వెబ్ క్యాస్టింగ్ చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని, సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈసందర్భంగా సాధారణ అబ్జర్వర్ ఎ.నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయితీ ఎన్నికలు నిర్వహించిన తరహాలోనే మున్సిపల్ ఎన్నికలను కూడా సమర్ధవంతంగా, ప్రశాంత వాతావరణలో నిర్వహించుటకు కృషి చేయాలని, ఎన్నికల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు, రాజకీయ ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో చేస్తున్న



ఖర్చులను ఎన్నికల నియమావళి ప్రకారం నమోదుచేసే విధంగా చూడాలన్నారు. అలాగే అభ్యర్థులు రోజువారిగా ఖర్చు చేస్తున్న వివరాలను నిశితంగా పర్యవేక్షించాలన్నారు. అలాగే ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, నోడల్, జోనల్ అధికారులు, సిబ్బంది క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్‌లో పొరపాట్లు దొర్లకుండా చుడాలన్నారు. పోలింగ్ మెటిరీయల్ పంపిణీ తిరిగి స్వీకరణ వంటి ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వ్యయ(ఖర్చులు) పరిశీలకులు ఎస్.జయశ్రీ, జెడ్పీ సిఈఓ మాధురిషా, జనగామ, స్టేషన్‌ఘన్పూర్ మున్సిపల్ కమీషనర్లు మహేశ్వర్‌రెడ్డి, రాధాకృష్ణ, పిడి హౌసింగ్ కొదండరామ్, డిసిఓ మాతృనాయక్, ఎలక్షన్ పర్యవేక్షకులు, నోడల్, జోనల్, ఆర్.ఓ.లు, ఎ.ఆర్.ఓ.లు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# నేటి నుంచి శ్రీరామలింగేశ్వరస్వామి వారి ప్రయుక్త మహా కుంభాభిషేకం



**జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :**

శ్రీరామలింగేశ్వరస్వామి పుష్కర ప్రయుక్త మహాకుంభాభిషేక మహోత్సవం ఈనెల 31(శనివారం) నుంచి మొదలై ఫిబ్రవరి 4వ తేదీ వరకు అత్యంత వైభవోపేతంగా జరుపబడునని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం అధ్యక్షులు రామిని రాజేశ్వర్‌గుప్తా తెలిపారు. పుష్పగిరి పీఠాధిపతులు పరమహంస పరివాజకులు శ్రీశ్రీశ్రీ అభినవ ఉద్ధండ విద్యా శంకర భారతి స్వామివారి పరిపూర్ణ ఆశీస్సులతో శనివారం నుంచి మహోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడునని, విఘ్నేశ్వర పూజతో మొదలై ధ్వజతోరణ అగ్నిప్రతిష్ట జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 1న ఉదయం శత రుద్రాభిషేకము వేద పారాయణం, 2వ తేదీన చండీ సహిత రుద్ర వాహనము అన్నపూజ, 3న ఉదయం విశేష లక్ష బిల్వార్చన, 4వ తేదీన ఉదయం సహస్ర కళిశాభిషేకం మహా పూర్ణాహుతి మధ్యాహ్నాం 1.13గంటలకు మహా కుంభాభిషేకం జరుపబడునని తెలిపారు. సాయంత్రం 6గంటల 15నిమిషాలకు శాంతి కళ్యాణం జరుగుతుందని, కాగా, ప్రతీరోజు మధ్యాహ్నాం ఒంటిగంటలకు అన్నప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు.

# ' మున్సిపోల్ "కు 292నామినేషన్ల దాఖలు

**జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :**

జనగామ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మొత్తం 30వార్డులకు గాను వివిధ పార్టీల అభ్యర్థులతోపాటు స్వతంత్ర్య అభ్యర్థులను కలుపుకుని శుక్రవారం రోజున 292నామినేషన్లు దాఖలు అయినట్లు జనగామ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 28 బుధవారం నుంచి నామినేషన్ల పర్వం మొదలు కాగా, బుధవారం వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు 8నామినేషన్లు దాఖలు చేయగా, గురువారం రోజున 30వార్డులకు 84మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, శుక్రవారం 161మంది అభ్యర్థులు 197నామినేషన్లు దాఖలు చేశారు. కాగా, పార్టీల వారీగా నామినేషన్ల దాఖలు వివరాలు ఇలా ఉన్నాయి.. బీఎస్పీ పార్టీనుంచి రెండు నామినేషన్ దాఖలు కాగా, బీజేపీ పార్టీనుంచి 45నామినేషన్లు దాఖలు చేయగా, సీపీఐ పార్టీనుంచి రెండు నామినేషన్లు, సీపీఐ(ఎం) పార్టీ తరుపున ఐదు నామినేషన్లు, కాంగ్రెస్‌పార్టీ తరుపున 100నామినేషన్లు, బీఆర్ఎస్ పార్టీ తరుపున 82నామినేషన్లు దాఖలు కాగా, జనసేన పార్టీ తరుపున రెండు నామినేషన్లు దాఖలు కాగా, ఫార్వర్డ్‌బ్లాక్ కింద ఆరు నామినేషన్లు దాఖలు కాగా, రికగ్నైజ్డ్ పార్టీస్ తరుపున ఆరునామినేషన్లు, స్వతంత్రత అభ్యర్థులు 42నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం 8నామినేషన్లు, గురువారం 87నామినేషన్లతోపాటు శుక్రవారం చివరి రోజు 197నామినేషన్లతో మొత్తం 292నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.

# జాతరలో మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే పల్లా

**నర్మెట, జనవరి 30 ప్రభాతవార్త :**



నర్మెట మండలంలోని అమ్మాపూర్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా సర్పంచి బోలగాని రేఖ బాపిరాజు ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గద్దల నరసింహారావు, నర్మెట సర్పంచ్ గోపగోని శ్రీధర్ గౌడ్, వెల్దండ సర్పంచ్ ఆంజనేయులు, గ్రామ ఉపసర్పంచి కృష్ణారెడ్డి, పిట్టల రాజు, కుంటి కమలాకర్, బోలగన్ రాజు, బైరగోని సురేందర్ పలుపార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# పోలింగ్ స్టేషన్‌లలో అన్నిమౌళిక వసతులు కల్పించాలి

**- ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎ.నర్సింహారెడ్డి**



**జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :**

పోలింగ్ జరిగే అన్ని పోలింగ్ స్టేషన్‌లలో అన్ని మౌళిక వసతులు కల్పించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎ.నర్సింహారెడ్డి సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జనగామ పట్టణం ధర్మకంచ ప్రాంతంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, వీవర్స్ కాలనీలో డగ్లస్ పాఠశాలల్లో ఏర్పాటుచేసిన పోలింగ్ బూతులను శుక్రవారం ఎన్నికల సాధారణ పరిశీలకులు ఏ.నర్సింహారెడ్డి పరిశీలించారు. పోలింగ్ బూతులలో కల్పిస్తున్న మౌళిక వసతులు అలాగే ఎన్నికల సామాగ్రి రవాణా, భద్రత తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని భద్రపర్చిన ఎన్నికల సమాగ్రిని గదిని, ఏకశీల డిగ్రీ కాళాశాలలోని స్ట్రాంగ్‌రూమ్, సామాగ్రి పంపిణీ ప్రదేశాన్ని, రిసెప్షన్ కేంద్రాలను అబ్జర్వర్ పరిశీలించారు. పోలింగ్ జరిగే అన్నిపోలింగ్ స్టేషన్లలో అన్ని మౌళిక వసతులు కల్పించాలని, ఎన్నికల మెటిరీయల్ పంపిణీకి ముందస్తుగా రిసెప్షన్ కౌంటర్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరుపుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, మెటిరీయల్ పంపిణీ కేంద్రాల్లో సమస్యలు రాకుండా ఏర్పట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సాధారణ పరిశీలకులు సూచించారు. అలాగే పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి మాతృనాయక్, జనగామ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌తో ఎలక్షన్ సాధారణ అబ్జర్వర్ బేటీ



**జనగామ టౌన్, జనవరి 30 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ అబ్జర్వర్‌గా నియమితులైన తెలంగాణ భాషా, సాంస్కృతి శాఖ డైరెక్టర్ ఎ.నర్సింహారెడ్డి (ఐ.ఏ.ఎస్.) శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తనఛాంబర్‌లో భేటి అయ్యారు. పూలబోకేను అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లాలో జనగామ మున్సిపాలిటీ 30వార్డులు, స్టేషన్ ఘన్‌పూర్ మున్సిపాలిటీలలో 18వార్డుల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లపై సాధారణ అబ్జర్వర్కు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా వివరించారు. ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు గ్రామపంచాయితీ ఎన్నికల్లో విధులు నిర్వహించిన టీచర్లను, రెవెన్యూ, ఇజిఎస్ పనిచేస్తున్న అధికారులను నియమించామని ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధనలు అనుగుణంగా పూర్తిస్థాయి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ అబ్జర్వర్ వివరించారు. ఈ బేటిలో అదనపు కలెక్బర్ పింకేష్‌కుమార్, జెడ్పీ సిఇఓ మాధురిషా, జనగామ మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ప్రాజెక్టు డైరెక్టర్ (హౌసింగ్ )మాతృనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది మేడారంలో దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు

**-టేకుల మేడారంలో భక్తజన సందోహం**
**-వనదేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించిన తాసిల్దార్ దంపతులు**
**-నేడు సాయంత్రం జనం నుండి వనములోకి సమ్మక్క సారక్కలు**

నల్లబెల్లి, జనవరి 30, ప్రభాతవార్త

మండలంలోని మద్ది మేడారం తో పాటు టేకుల మేడారం జాతర మూడవరోజు భక్తుల పోటెత్తడంతో జనసందోహంగా మారింది. తెలంగాణ జాతీయ జాతరగా పేరుగాంచిన



సమ్మక్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజు పల్లి శివారు చింతలచెర్ల మద్ది మేడారం జాతర తోపాటు గోవిందాపూర్ శివారు టేకుల మేడారం జాతర శుక్రవారం రోజు సైతం భక్తులు వారి మొక్కలను సమర్పించుకునేందుకు జాతర ప్రాంగణంలో బారులు తీరారు. జాతర కమిటీ భక్త సౌకర్యార్థం అనేక సౌకర్యాలు కల్పించారు. పోలీస్ రెవెన్యూ పంచాయతీరాజ్ ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో ఈ రెండు జాతర్లను



దిగ్విజయంగా నిర్వహించారు. భక్తులు తమ ఎత్తు బంగారం ( బెల్లం) మనదేవతలకు సమర్పించుకున్నారు. ట్రాఫిక్ సమస్య తన ఎత్తకుండా పోలీస్ శాఖ సిబ్బంది అక్కడక్కడ పహారా నిర్వహించి ఎక్కడ వాహనాల రద్దీ లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు అందుబాటులో ఉన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ సిబ్బంది ఈ రెండు జాతులలో తరచూ చెత్త పేరుకు పోకుండా తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. వనదేవతలకు పట్టు వస్త్రాలు సమర్పించిన తాసిల్దార్ దంపతులు మద్ది మేడారం టేకుల మేడారం జాతరలో నల్లబెల్లి తాసిల్దార్ ముప్పు కృష్ణ వరలక్ష్మి దంపతులు. సాంప్రదాయ బద్ధమైన పట్టు వస్త్రాలను వనదేవతలైన సమ్మక్క సారలమ్మ లకు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి జాతర పూజారుల ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ లు పబ్బు రాజేష్, కొట్టెం రాజ్ కుమార్. జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు హరికృష్ణ హర్షవర్ధన్ సమ్మక్కలు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు జాతర పూజారులు ప్రసాద వితరణ చేపట్టడంతో పాటు పసుపు కుంకుమలను అందించారు. ముందుగా పట్టు వస్త్రాల సమర్పణ సందర్భంగా డప్పు చప్పులు మేళ తాళాలతో ఊరేగింపుగా జాతర ప్రాంగణం చుట్టూ భారీ ప్రదక్షణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు పల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘునా. గోవిందా పూర్ సర్పంచ్ రజిత మోతిలాల్. జాతర కమిటీ సభ్యులు దేవాదాయ శాఖ అధికారులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. నేడు జనం నుండి వనములోకి సమ్మక్క సారలమ్మలు తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా వైభవమైన సమ్మక్క సారలమ్మ జాతర గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా భక్తుల కులాల మధ్య శివశక్తుల పూనకాల తో పులకింతగా ప్రారంభమైంది వనదేవతలైన సమ్మక్క సారక్కలు జాతర గద్దె కు చేరుకోవడంతో ప్రారంభమైన జాతర నేడు అనగా శనివారం సాయంత్రం జనం నుండి వనములోకి వనదేవతలు వెళ్లడంతో జాతర ముగుస్తుందని



జాతర పూజారులు పేర్కొన్నారు. శనివారం ఉదయం వనదేవతలకు ఒడి బియ్యం చీరే,సారె, పసుపు కుంకుమ సమర్పించి వనానికి సాగనంపే ఘట్టం ప్రారంభమై అడవి తల్లులు వనానికి చేరుకోగానే జాతర ముగుస్తుందని పార తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఘనంగా పౌర హక్కుల దినోత్సవం**

నెక్కొండ, జనవరి 30, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నెక్కొండ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హంస నరేందర్ అన్నారు. నెక్కొండ మండలం ముదిగొండ గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం సర్పంచ్ పొన్నం రంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగ పరచుకోవాలని, ప్రశ్నించి రాజ్యాంగ ఫలాలను పొందాలని, అంబేద్కర్ ఆలోచన విధానం, ఆశయాలను కొనసాగించాలని, రాజ్యాంగంలో పొందుపరిచిన పౌర హక్కులు,



విధులు,బాధ్యతలను ప్రజలు మరువరాదని, ఆర్థిక, సామాజిక, రాజకీయ చైతన్యం పొంది సమాజాభివృద్ధికి దోహదపదాలని,గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచుకోవాలని, అంటరానితనం, కుల వివక్షత నిర్మూలన కొరకు నిరంతరం పాటుపడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీగా నిలువాలన్నారు, అనంతరం పౌర హక్కుల ప్రతిజ్ఞ చేయడం జరిగినది, కులవివృక్షత వ్యతిరేకం, అంటరానితనం నిర్మూలనలో భాగంగా సమానత్వం కొరకు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మహమ్మద్ షఫిక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కె హేమలత, హెచ్ డబ్ల్యు ఓ ఎన్ రాజేంద్రప్రసాద్, వరంగల్ జిల్లా అంబేద్కర్ యువజన సంఘం అండ్ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మ్యాకాల యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఈజినల్ వెంకన్న, టీఎం జాక్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కంచర్ల యాకన్న, సీసీ మోహన్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ కే రాజేష్,ఆశ వర్కర్ ఆర్ శ్రీలక్ష్మి, అంగన్వాడి టీచర్ పి విజయ లలిత, సిసి రవీందర్,వివో ఏ దేవేందర్ వార్డ్ నెంబర్ జన్ను అశోక్,గ్రామ పంచాయతీ సిబ్బంది కొర్లపాటి బాబు, ఒరుగంటి ప్రమీల, ఒరుగంటి యాకూబ్, ఎండి బషీర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# నామినేషన్ దాఖలు చేసిన రామానంద్

నర్సంపేట, జనవరి 30, ప్రభాతవా్త

నర్సంపేట మున్సిపల్ పరిధిలోని 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పెండెం రామానంద్ నామినేషన్ దాఖలు చేశారు. నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**-ముగిసిన నామినేషన్ల ఘట్టం....**

నర్సంపేట మున్సిపల్ ఎన్నికలకు చివరి రోజు అయిన శుక్రవారం భారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి.మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా 250 నామినేషన్లు దాఖలు అయినట్లు మున్సిపల్ కమీషనర్ కాట భాస్కర్ తెలిపారు. ప్రధాన పార్టీలు అయిన కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీ తరుపున భారీగా నామినేషన్లు వేశారు. బిజెపి పార్టీ నుండి సైతం నామినేషన్లు దాఖలు కాగా సీపీఎం జనసేనా పార్టీలో కూడా బరిలో నిలుస్తున్నాయి.



నామినేషన్ల ఘట్టం పూర్తయిన నేపథ్యంలో ఎన్నికలను సజావుగా నిర్వహించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నామని కమీషనర్ తెలిపారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీల అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటించాలని తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు ప్రజలు సహకరించాలని తెలిపారు.

# నర్సంపేట వార్త

## విస్తారాకు ప్లేట్స్ ఉచితంగా అందజేత



నర్సంపేట,జనవరి 30,ప్రభాతవార్త

ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నర్సంపేట ఆధ్వర్యంలో శుక్రవారం జాతరకు విచ్చేసిన భక్తులకు 5,000 విస్తారాకు ప్లేట్స్ ఉచితంగా అందించి,కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు.వివరాల్లోకి వెళితే,సమ్మక్క సారలమ్మ మేడారం జాతరకు విచ్చేసిన భక్తులు తాడ్వాయి అడవుల్లో వన భోజనం చేయడానికి వచ్చిన వారికి ప్లాస్టిక్ ప్లేట్‌లలో భోజనం చేస్తే వచ్చే అనారోగ్య సమస్యల కరపత్రాన్ని అందించి,వారికి 1,2 రోజులకు సరిపడే విస్తరాకు ప్లేట్లను భక్తులకు అందించి వారి దగ్గర ఉన్నటువంటి ప్లాస్టిక్ ప్లేట్లను తీసుకోవడం జరిగింది. ఈ ప్లాస్టిక్ ప్లేట్‌లను పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి పంపించడం జరుగుతుందని ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్ తెలిపారు.కళా బృందంతో ఇద్దరు వ్యక్తులకు,ఒకరు ప్లాస్టిక్ భూత వేషాదరణంతో, మరొకరు విస్తరాకు,స్టీల్ పాత్రల వేషధారణతో మేడారం ముఖ్య గద్దె ప్రాంగణం దగ్గర మరియు జాతర చుట్టూ కలియ తిరుగుతూ భక్తుల అవగాహన కలిగించారు.రాష్ట్రం మొత్తం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా చర్యలు తీసుకోవాలని మా ఆరోగ్యాన్ని రక్షించాలని ప్రజలు ప్రభుత్వానికి విన్నవిస్తున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తంగెళ్ల రవికాంత్,రాము సేవక్, మరియు డప్పు బృందం పాల్గొన్నారు.

## మున్సిపల్ నామినేషన్ కేంద్రాల పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్



నర్సంపేట,జనవరి 30,ప్రభాతవార్త

2026 మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం నర్సంపేట మున్సిపల్ కౌన్సిల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.అభ్యర్థులు,వారి ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణను నిబంధనల ప్రకారం,పారదర్శకంగా చేపట్టాలని సూచించారు.నామినేషన్ కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లు,క్యూలైన్లు,కౌంటర్ల నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి,అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్శనలో కలెక్టర్ జి.సంధ్యారాణి, వరంగల్ ఆర్డిఓ సుమ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన సదస్సు

ఖానాపురం,జనవరి 30,ప్రభాతవార్త

మహాత్మా గాంధీ 78వ వర్ధంతినీ పురస్కరించుకుని ఖానాపురం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలు వేసి స్థానిక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ నివాళ్ళు అర్పించారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఖానాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్, మెడికల్ ఆఫీసర్ అరుణ్ జోషి మాట్లాడుతూ కుష్టు వ్యాధి అంటూ వ్యాధి కాదని తెలిపారు. కుష్టు వ్యాధి ముఖ్యంగా చర్మానికి,నరాలకు సోకుతుందని అన్నారు.కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలను గుర్తించాలని దీనికి సరైన ట్రీట్మెంట్ తీసుకున్నట్లయితే వెంటనే జబ్బును అరికట్టవచ్చుని అన్నారు.వైద్య బృందం సూచించే ట్రీట్మెంట్ తీసుకొని ప్రజలు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఉపసర్పంచ్ ఉప్పు రాజు,వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, అజహర్, వైద్య సిబ్బంది,పంచాయతీ అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

# గుర్రంపేట మినీ మేడారం జాతరను సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## అధికారులు సమన్వయంతో జాతర సక్సెస్ చేయాలి

భూపాలపల్లి రూరల్, జనవరి 30, ప్రభాతవార్త:




భూపాలపల్లి మండల పరిధిలోని గుర్రంపేటలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క-సారలమ్మ మిని మేడారం జాతరను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులు ఆలయ సంప్రదాయం ప్రకారం మేళ తాళాలతో స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారం చెల్లించారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రత, పారిశుధ్యం, త్రాగునీరు, వైద్య సేవలు సమర్థవంతంగా అందించాలని సూచించారు. జాతరను శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసు, ఎంపిడిఓ తరుణ్ ప్రసాద్ తదితర అధికారులు, ఆలయ సిబ్బంది, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మకు ఎత్తు బంగారాన్ని సమర్పించిన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :



తెలంగాణ కుంభమేళాగా పిలవబడే మేడారం గ్రామంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరలో శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పద్మ( మాజీ జడ్పీటీసీ) దంపతులు వనదేవతలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తన బరువుకు సమానంగా 71 కేజీల ఎత్తు బంగారం(బెల్లం)ను వనదేవతలకు నైవేద్యంగా సమర్పించారు. గిరిజన సంప్రదాయం ప్రకారం బెల్లాన్ని బంగారంలా భావించి సమర్పించడం మేడారం జాతరలో ముఖ్యమైన ఆచారమని సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. గట్టమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు..మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లుల దర్శనం కు ముందు ఎమ్మెల్యే దంపతులు ములుగు సమీపంలోని గట్టమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు అధికారులు, పూజారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యేకు అందజేశారు. మేడారం గిరిజన జాతరకు వెళ్లే భక్తులకు గట్టమ్మ ఆలయం గేట్ వే ఆఫ్ మేడారం గా ప్రసిద్ధి చెందింది... కమలాపూర్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు..భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామ శివారులో జరుగుతున్న శ్రీ సమ్మక్క సారలమ్మ మినీ జాతరలో ఎమ్మెల్యే దంపతులిద్దరూ పాల్గొని, వన దేవతలను దర్శించుకుని మొక్కులను చెల్లించారు. వారికి జాతర కమిటీ నిర్వాహకులు మరియు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దంపతులకు శాలువాలు కప్పి డప్పు చప్పుళ్ళతో స్వాగతం పలికారు. కమలాపూర్ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు , ఐటీడీఏ నిధులతో పాటు ఎమ్మెల్యే నిధులు మరో 20 లక్షలతో భక్తులకు శాశ్వత భవనాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర తెలిపారు..



# భక్తజనంతో భక్తజనంతో పులకరించిన పూరేడు గుట్ట మినీ మేడారం జాతర

## గత ఏడాది కంటే పెరిగిన భక్తులు

చిట్యాల, జనవరి 30 ప్రభాతవార్త:



మండలంలోని వెంచరామి , కాల్వపల్లి సరిహద్దు మానేరు వాగు సమీపంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ పూరేడు గుట్ట మినీ మేడారం జాతర భక్తజనంతో పులకరించింది. సమ్మక్క సారలమ్మలు గద్దెలకుపోవడంతో భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులను సమర్పించుకున్నారు. భక్తుల కొంగు బంగారమైన తల్లులు వనం నుండి జనంలోకి రావడంతో పులకరించి పోయారు. భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భక్తులు తమ మొక్కులను అప్పగించి, కానుకలు సమర్పించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగ కుండా కమిటీ చైర్మన్ నాయిని స్వామి, కమిటీ సభ్యురాలు కచ్చు రాజేశ్వరి శ్రీనివాస్, కమిటీ సభ్యుడు పోలం తిరుపతి లు తెలిపారు. గత ఏడాది కంటే ఈ జాతరకు భక్తులు లక్షకు పైగా భక్తులు హాజరై తమ మొక్కులు సమర్పించుకున్నట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, సీఐ మల్లేష్ లు మన దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా ఎస్ఐ శ్రావణ్ కుమార్ తమ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల నాయకుడు రవీందర్రావు, కమిటీ సభ్యుడు శ్రీనివాస్, వెంచరామి, కాల్వపల్లి, గిద్దె ముత్తారం సర్పంచులు కాసు రామ కుమార్, పులి అంజిరెడ్డి, బుర్ర చంద్రకళ రవీందర్, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజల దాహానికి ముందే పరిష్కారం

ధర్మసాగర్ జనవరి 30( ప్రభాతవార్త):



ధర్మ సాగర్ గ్రామంలో రానున్న ఎండాకాల ంలో మంచి నీటి ఇబ్బందులు తలెత్త కుండా ముందస్తు చర్యలు చేపట్టామని గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా తెలిపారు. ఈ మేరకు గ్రామంలోని మోడల్ కాలనీలో శుక్రవారం ఒక చేతి పంపును అలాగే బొడ్రాయి సమీపంలో ఉన్న మరో చేతి పంపును రిపేర్ చేయిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరం తాగునీటి సరఫరా అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పాలకవర్గం సమన్వయంతో ఈ పనులు చేపట్టామని సర్పంచ్ తెలిపారు. వేసవి కాలంలో నీటి కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడం ద్వారా గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చూడడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొని పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామాభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలకవర్గం నిరంతరం కృషి చేస్తుందని సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా ఈ సందర్భంగా తెలిపారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# సమ్మక్క సారలమ్మను సందర్శించుకున్న భక్తులు

మొగుళ్లపల్లి, జనవరి 30, ప్రభాత వార్త:



ముల్కలపల్లిమొగుళ్లపల్లి గ్రామాల మధ్య జరిగే సమ్మక్కసారలమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా సమ్మక్క సారలమ్మలు గద్దెలపై ఉంచడడంతో శుక్రవారం భక్తులు వేల సంఖ్యలో సమ్మక్కసారలమ్మను సందర్శించుకున్నారు. భక్తులను ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాతర కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం వాహనాలు బండ్లలో,ట్రాక్టర్లోతో జాతర ప్రాంగణం రద్దీగా మారింది. జాతర పరిసరాలు సందడి గా మారాయి. రెండు మూడు గంటలు చిన్న వాగుబిడ్డపై ట్రాఫిక్ జాం కావడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు.

# మానవత్వాన్ని చాటుకున్న మహిళ

మొగుళ్లపల్లి, జనవరి 30, ప్రభాత వార్త:




మండలంలోని ముల్కలపల్లిమొగుళ్లపల్లి గ్రామాల మధ్యన నిర్వహిస్తున్న జాతరలో జమ్మికుంటకు చెందిన ఒక మహిళ పర్స్ తో పాటు 5 వేల రూపాయలను పోగొట్టుకుంది. పోగొట్టుకున్న పర్సు మరో మహిళకు దొరికింది. దీంతో ఆ మహిళ దొరికిన పర్సు తో పాటు 5 వేల రూపాయలను జాతర ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి చదువు అన్నారెడ్డికి అప్పగించింది. దొరికిన పర్స్ తో పాటు 5 వేల రూపాయలను అప్పగించి మానవత్వాన్ని చాటుకున్న ఆ మహిళను ప్రజలందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో చదువు జయపాల్ రెడ్డి, చదువు మహిపాల్ రెడ్డి, వడ్జే ఆనంద్ రావు, జాతర ఉత్సవ కమిటీ సభ్యులు మల్సాని నర్సింగరావు, బండారి రామస్వామి పాల్గొన్నారు

# గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

జనవరి 30, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

శుక్రవారం హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లో మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పూలమాలవేసి నివాళులర్పించారు. వారితో పాటు స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకటరామిరెడ్డి లు కూడా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



# గద్దెలపై సమ్మక్క.. సారక్క

**-నామాలపాడులో**

**వైభవంగా సమ్మక్క సారక్క జాతర**

బయ్యారం,జనవరి30,ప్రభాతవార్త: బయ్యారం మండలంలోని నామాలపాడు పంచాయతీలో సమ్మక్క.. సారక్క తల్లుల రాకతో తనువంతా పులకింత తల్లుల తన్మయత్వం తెలియని భక్తి భావంతో భక్తజనం పూనకాలతో ఊగిపోయిన భక్తజనం ఇది మండలంలోని నామాలపాడు సమ్మక్క.. సారక్క మహాజాతరలో శుక్రవారం ఆవిష్కృతమైన ఘట్టం. మూడవ రోజు మహాజాతర సందర్భంగా వనదేవతలను దర్శించుకునేందుకు వచ్చిన భక్తజనంతో జాతర ప్రాంగాణం కిక్కిరిసిపోయింది. చిన్నపిల్లలు మొదలు వృద్ధుల వరకు జాతర జనంతో నిండిపోయింది. భక్తుల రద్దీ ఎక్కువ ఉండడంతో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. పూజారులు రహస్య పూజలు నిర్వహించి కుంకుమ భరిణ రూపంలో సమ్మక్క తల్లిని, భారీ ఊరేగింపు నడుమ గద్దెపైకి తరలించారు. వనం నుండి జాతరకు తరలివచ్చి గద్దెలపై కొలువుదీరిన దేవతలను భక్తుల దర్శనం చేసుకున్నారు. మరికొంత మంది భక్తులు తల్లులకు వడిబియ్యం మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ చైర్మన్ తుర్సం సర్వేష్‌బాబు, ఆలయ ప్రధాన పూజారి తుర్సం సాంబలక్ష్మి, సర్పంచ్ వర్స దేవప్రకాష్, ఇర్ప రాజేష్, తుమ్మల శ్రీనివాస్, రామ్మూర్తి, లవ కుమార్, భాస్కర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## ప్రతి గ్రామంలో పాఠశాలలు ఉండాలి

మహబూబాబాద్ టౌన్,జనవరి30,ప్రభాతవార్త:



దేవాలయాలే కాకుండా ప్రతి గ్రామంలో పాఠశాలలు ఉండాలని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ అన్నారు. టిపిటిఎఫ్, టిడిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాష్టి రమేష్, నెల్లుట్ల భాస్కర్‌ల అధ్యక్షతన జరిగిన టిపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సామాజిక వ్యవస్థలోని అన్యాయం, అసమానతలకు వ్యతిరేకంగా జాతి చైతన్యాన్ని మేల్కొల్పేదే విదనయ అన్నారు. బడ్జెట్‌లో ఈసారైనా విద్యాకు తగిన ప్రాధాన్యం లభిస్తుందో లేదో అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 17విశ్వ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలందరికి విద్య విలువను తెలియజేసి బడీఈడు పిల్లలను బడికి వచ్చేలా కృషిచేయాలన్నారు.

## కొత్తపేటలో మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు

బయ్యారం,జనవరి30,ప్రభాతవార్త:



మండలంలోని గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజి విగ్రహానికి ప్రవీణ్‌నాయక్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గాంధీజి చూపిన మార్గం సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటి సమాజానికి మరింత అవసరమని గాంధీజి సేవలను స్మరించుకున్నారు. ప్రతి పౌరుడు గాంధీజి ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కారుబోతుల రామ్మూర్తి, ఉపసర్పంచ్ రావి వీరభద్రం, వార్డు సభ్యులు సురేష్, రాంబాబు, శ్రీను, స్వరూప, కిషన్, నాగమ్మ, మదన్, దుర్గారావు, రఘుపతి, ప్రశాంత్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో 98ని రద్దుచేయాలి

గార్ల,జనవరి30,ప్రభాతవార్త:



లింక్ కెనాల్ ద్వారా మున్నేరు తరలించాలనే నిర్ణయాన్ని విరమించుకొని తక్షణమే జీవో 98ని రద్దు చేయాలని మున్నేరు జలసాధన కమిటీ కో కన్వీనర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు పంటలు పండడానికి పాలేరు రిజర్వాయర్ కింద ఉన్న భూములకు పుష్కలంగా నీరున్నా మరల పాలేరు జలాశయానికి మున్నేరు నీటిని తరలించాలనుకోవడం మానుకోవాలన్నారు. జీవో నెంబర్ 98 ద్వారా మున్నేరు టు పాలేరు లింక్ కెనాల్‌ను చేపట్టి ఈ ప్రాంత భూములను ఎడారిగా మార్చే ప్రయత్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని లేనియెడల ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ, శ్రీనిఆవస్, మురళి, తారకరామారావు, సత్యనారాయణ, సత్యం, శివకృష్ణ, రవి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ప్రధాత మహాత్మగాంధీ

బయ్యారం,జనవరి30,ప్రభాతవార్త:



గాంధీజి అహింస, సత్యం, త్యాగం అనే మార్గాలతో భారత స్వాతంత్ర్య పోరాటానికి నాయకత్వం వహించి స్ఫూర్తిగా నిలిచారని బయ్యారం సర్పంచ్ శాంతికిషన్‌నాయక్ అన్నారు. గాంధీజి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీజి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయుధాలు లేకుండా పోరాడి విజయం సాదించిన మహానుభావుడు గాంధీజి అన్నారు. గాంధీజి ఆశయాలను ఆచరించడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవారం అవుతామన్నారు. వార్డు సభ్యులు జానీ, వీరారెడ్డి, పెద్దినేని వెంకటేశ్వరరావు, శ్రీధర్, ప్రమోద్ రెడ్డి, రాధాకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, సుజాత, రేణుక, భవాని, వెంకన్న, సురేష్, జనార్ధన్, సురేష్, ఇమామ్, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బుజ్జి, మధు తదితరులు పాల్గొన్నారు.

## అక్కపై తమ్ముడు, అతని భార్య దాడి

**-న్యాయం చేయాలని పోలీసులకు**

**పిర్యాదు చేసిన బాధితురాలు**

బయ్యారం,జనవరి30,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలో రోజురోజుకు కుటుంబ బంధాలు, బంధుత్వాలు మంటగలసి పోతున్నాయి. అలాంటి సంఘటనే మండలకేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన వల్లేపల్లి పద్మ తన తల్లిదండ్రులు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బ్రతికున్నన్ని రోజులు తమ కూతుర్లే సర్వసం అనుకొని జీవించిన దంపతులు వారు కనుమూసేసరికి కొడుకు ప్రత్యక్షమైయ్యాడు. ఈ నెల 29న అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లో ఉండగా తన తమ్ముడు కొల్లా పూర్ణచంద్రరావు, అతని భార్య అజిత ఇద్దరు కలసి ఆమెపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డట్లు బాధితురాలు వల్లెపల్లి పద్మ తెలిపారు. ఇంట్లో ఉండొద్దని ఇంటి సామాన్లన్ని బయటపడేసి దాడికి దిగారన్నారు. ఈ దాడిలో పక్కటేముకలో కనపడని గాయాలతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. గతంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్నానని ఈ దాడి తనను మరింత కుంగదీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భర్తకు దూరమై 42సంవత్సరాలు తల్లిదండ్రుల వద్దే జీవనం సాగిస్తున్న ఆమె పట్ల తన తమ్ముడు కర్కషంగా వ్యవహరించినట్లు ఆవేదన వ్యక్తం చేసింది. తన తండ్రి చనిపోయే ముందు ఎవరికి ఎంత ఇవ్వాలో ఆస్తి పంపకాల్లో వీలునామా రాసి పరమపదించారని దాని ప్రకారమే నడుచుకుంటానని నాపై దాడి చేసిన వారిపట్ల చట్టపరంగా శిక్షించాలని వేడుకుంది. ఇట్టి దాడిపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## నూతన పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 30.



రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన భవనాలు ఉండాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం నూతన పంచాయతీ భవనాలను మంజూరు చేస్తుందని కోటగడ్డ సర్పంచ్ కాయం వరలక్ష్మి అన్నారు.బయ్యారం మండలం కోటగడ్డ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్,ఉపసర్పంచ్ సంబంధిత అధికారులతో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు.ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నారని గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రోడ్లు మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఉపసర్పంచ్ మేధా శ్రీనివాస్,వార్డు సభ్యులు సిరిగద్దె సందీప్,కాయం వెంకన్న,ఎర్రిపోతుల కుమార్, కాయం బుజ్జమ్మ, పసనాది శిరీష, దొంతు పురుషోత్తం, సూరబాక అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

**-సీఐ రవీందర్**

బయ్యారం,జనవరి30,ప్రభాతవార్త:



క్రీడల్లో పాల్గొనడం ద్వారా స్నేహభావం పెంపొందుతుందని గార్ల,బయ్యారం సీఐ రవీందర్ అన్నారు. శుక్రవారం కొత్తపేట క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన మహబూబాబాద్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను సీఐ ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు దేహదారుడ్యానికి దోహదపడుతాయన్నారు. సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తితో పాల్గొనాలని, గెలుపోటములు సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపుకు నాంది పలుకుతుందని అన్నారు. అనంతరం సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, సర్పంచ్ ప్రవీణ్‌నాయక్‌లు క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు కారుబోతుల రామ్మూర్తి, ఉప సర్పంచ్ రావి వీరభద్రం, వార్డు సభ్యులు చల్లా సురేష్, రాంబాబు, శ్రీను, స్వరూప, కిషన్,నాగమ్మ, మదన్, దుర్గారావు, రఘుపతి, ప్రశాంత్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడల మండలస్థాయి ఎంపిక

చిన్నగూడూరు,జనవరి30,ప్రభాతవార్త:

చిన్నగూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం ఉదయం సీఎం కప్ క్రీడాపోటీల్లో భాగంగా మండలస్థాయిలో ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని యువత, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రిజిస్ట్రేషన్ కోసం ఆధార్‌కార్డు తీసుకరావాలన్నారు. ఈ సెలక్షన్ ద్వారా ఎంపికైన క్రీడాకారులు తదుపరి దశ పోటీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంటుందని మండలపరిషత్ అభివృద్ధి అధికారి సుజాత తెలిపారు.

## ప్రజలు పాలకవర్గం సహకారంతో మండల కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### సర్పంచ్ పెదమాముల యాకయ్య

నరసింహుల పేట జనవరి 30 (ప్రభాతవార్త



డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ వి ప్ డాక్టర్ రామచంద్రనాయక్ పాలకవర్గం ప్రజల సహకారంతో మండల కేంద్రాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దామని మండల కేంద్ర సర్పంచ్ పెదమాముల యాకయ్య అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్ర లచ్చయ్య బంజర పిచ్చి రామ్ తండా తిరుమ తండ గంగా కుంట వద్ద రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లకంచను తొలగించి అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సాకారంతో గ్రామంలో అన్ని వీధుల్లో సిసి రోడ్లు సైడ్ డ్రైనేజీ ఎప్పటికప్పుడు గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి గుర్తించిన సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ రమేష్ సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వెంకన్న కుటుంబానికి అండగా ఉంటాం

### మాజీ సర్పంచ్ కె దామోదర్ రెడ్డి

నరసింహుల పేట జనవరి 30 (ప్రభాత వార్త

గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది జల్లి వెంకన్న కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని మాజీ సర్పంచ్ కె దామోదర్



రెడ్డి వారి కుటుంబానికి భరోసా కల్పించారు శుక్రవారం వారి కుటుంబ సభ్యులను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరామర్శించి 50 కేజీల బియ్యం తో పాటు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కే జగదీశ్వర్ టిఆర్ఎస్ వార్డు సభ్యుడు శ్రీపాల్ పార్టీ నాయకులు కర్ల నాగన్న బండి రమేష్ శివప్రసాద్ బొల్లం రమేష్ నవీన్ కుమార్ లింగయ్య నరసింహారెడ్డి సూక్య ఉపేందర్ మల్లికార్జున్ మదర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం....

### మొత్తం నామినేషన్లు 144....

తొర్రూరు జనవరి 30 ప్రభాతవార్త

మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గత మూడు రోజులుగా స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థుల నామినేషన్లు వేశారు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తెలిపిన వివరాల ప్రకారం తొర్రూర్ మున్సిపాలిటీలో 16 వార్డులకు మొత్తం నామినేషన్లు 144 దాఖ లయ్యాయని తెలిపారు కాంగ్రెస్ 41,బిఆర్ఎస్ 51, బిజెపి 32,బీఎస్పీ 3,సిపిఎం 5, ఇతర పార్టీలు 4, స్వతంత్ర అభ్యర్థులు 8 అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని తెలిపారు నామినేషన్ల గడువు పూర్తయిందని కమిషనర్ తెలిపారు



## మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి...

### అభివృద్ధి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయి... ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ...

తొర్రూరు జనవరి 30 ప్రభాతవార్త

తొర్రూర్ పట్టణ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలే పార్టీని గెలిపిస్తాయని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉన్న 16 వార్డులకు గాను 16 గెలవాలని ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలక మైనవని,కొత్త నాయకులు, పాత నాయకులు అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పూర్తి బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఇంటింటి ప్రచారం చేస్తూ, బూత్ స్థాయి లో ప్రజా సమస్యలపై . కాంగ్రెస్ ప్రజా సంక్షేమ ఫలాల ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన దృష్టి ఉందని చెప్పారు..ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, పట్టణ నాయకులు, వార్డు ఇన్చార్జులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## అక్రమ రవాణాలపై పోలీసుల పోలీసుల ఉక్కు పాదం

### ఒక ఇసుక ట్రాక్టర్ సీజ్ - కేసు నమోదు

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. శుక్రవారం ఉదయం 06:00 గంటలకు పెట్రోలింగ్‌లో భాగంగా న్యూ లక్ష్మీ పురం సమీపంలో గస్తీ నిర్వహిస్తున్న ముదిగొండ పోలీసు సిబ్బంది అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించారు. గాంధీసిరి గ్రామానికి చెందిన పందిరి విజయరావుకు చెందిన ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు సీజ్ చేశారు.ఈ ఘటనపై ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేశారు. అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి సడలింపులు ఉండవని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

ముదిగొండ ప్రభాతవార్త.

ముదిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని పోక్సో కేసులో శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసు 26.01.2026 తేదీన నమోదు అయినట్లు వెల్లడించారు.కేసు వివరాల ప్రకారం, మైనర్ బాలిక కాలేజీ నుంచి ఇంటికి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో నిందితుడు ఆమెను వెంటాడుతూ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చేయి పట్టుకొని బలవంతం చేయబోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అనంతరం నిందితుడిని అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ముందు హాజరుపరిచిన పోలీసులు, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. బాలికలపై జరిగే అకృత్యాల విషయంలో ఎలాంటి సడలింపులు ఉండవని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ముదిగొండ సీఐ మురళి తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ఏడుగురిని అదుపులో తీసుకున్న ఎస్సై శివరామకృష్ణ

చండ్రుగొండ ప్రభాతవార్త

పేకాట స్థావరంపై దాడిచేసి పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై శివరామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... నమ్మదగిన సమాచారం మేరకు బెండలపాడు గ్రామ శివారులో కొంతమంది పేకాటాడుతున్నట్లు వచ్చిన సమాచారంతో తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో పేకాటా ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి మూడు సెల్ ఫోన్లు, రూ 10,260 నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేయడం నేరం మాత్రమే కాకుండా వ్యక్తిగత జీవితానికి కుటుంబానికి హానికరం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో శాంతిభద్రతలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు.




## విద్యుత్ పిటిఆర్‌లో సమస్య ఉంది,పరిష్కరిస్తాం : విద్యుత్ ఏఈ

నెల్లికుదురు,జనవరి 30, ప్రభాతవార్త

మండలంలోని మేచరాజుపల్లి,పెద్దతండాకు చెందిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లో సాంకేతిక సమస్య నెలకొందని,అందువల్లనే తరుచు విద్యుత్ సమస్యలు వస్తున్నాయని,త్వరలో పూర్తిస్థాయిలో పిటిఆర్ సమస్య పరిష్కరించే దిశలో చర్యలు తీసుకుంటామని నెల్లికుదురు విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈ సిందూ తెలిపారు.శుక్రవారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ... మేచరాజుపల్లి,పెద్దతండ ఫీడర్లకు విద్యుత్ సరఫరా చేసే విద్యుత్ పిటిఆర్ (పవర్ ట్రాన్స్ ఫార్మర్)లో తలెత్తిన సాంకేతిక సమస్యతో ఆయిల్ లీకేజీ,ట్రాన్స్ ఫార్మర్ వెడెక్కడం వంటి సమస్యలు ఉండటంను గుర్తించామని,సమస్య మాపరిధి దాటటంతో విద్యుత్ ఉన్నతాధికారులకు తెలియచేయడంతోపాటు సంబందిత ట్రాన్స్ పార్మర్ కంపెనీకి విషయాన్ని తెలియచేశామని,కంపెనీ సాంకేతిక నిపుణులు డిల్లి లేదా బెంగుళూర్ నుండి రావల్సి ఉన్నందున సమస్య పునరావృతం అవుతుందని,1,2రోజుల్లో పూర్తిస్థాయిలో పిటిఆర్ చేయించి,రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకుంటామని తెలిపారు.

## కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం నిర్ణయాలు....

తొర్రూరు జనవరి 30 ప్రభాతవార్త

కార్మిక రంగాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల సాయిలు అన్నారు. ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఏఐకేఎంఎస్, ఐఎఫ్ టీయూ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలకుంట్ల సాయిలు మాట్లాడుతూ....మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లు తెచ్చి కార్మిక వర్గ హక్కుల్ని కాలరాస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44




చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శించారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రామ్ జీ గా మార్చి పేదల పొట్ట కొట్టడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సవరణ చట్టం 2025 ప్రకారం భవిష్యత్తులో విద్యుత్ రంగం ప్రైవేటుపరమై సబ్సిడీలు పోతాయని ప్రజలపై రైతులపై మరింత భారం పెరగనుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ,దేశంలో సహజ వనరులన్నీ బడా కార్పొరేట్ పెట్టుబడుదారులకు అప్పనంగా అప్పజెప్తోందని అన్నారు. కార్మికులు, రైతులు, అన్ని వర్గాలను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఫిబ్రవరి 12న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గద్దె అశోక్, కళ్యాణి సంపత్, శ్రీను, ప్రసాద్, మహేష్, తేజావత్ రమేష్, గుగులోతు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 30:

మండల పరిధిలోని కరివారిగూడెం గ్రామంలో నూనావత్ హాతీరాం ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా శుక్రవారం అగ్ని ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని గృహోపకరణాలు కాలిపోయాయి. అకస్మాత్తుగా ప్రమాదం జరగటంతో ఇంట్లో ఉన్న వ్యక్తులు ఒక్కసారిగా బయటకు రావటంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సర్పంచ్ బోడా దుర్గా భీమారావు, విద్యుత్ శాఖ సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి వెళ్లి పరిశీలించారు.

# వన దేవతలకు వందనాలు

### తల్లులను దర్శించుకున్న భక్త జనం

### మూడోరోజు పోటెత్తిన వట్టెవాగు

### దేవతలకు బోనాల సమర్పణ

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణంలో మూడో రోజు కూడా భక్తులు పోటెత్తారు. ఈనెల 28 నుండి మహాజాతర ప్రారంభం కాగా మొదటి రెండు రోజులు వనదేవతలను పూజారులు, వడ్డెలు గద్దెలకు చేర్చగా మూడవ రోజు శుక్రవారం గద్దెలపై కొలువుదీరి ఉన్న దేవతలను భక్తులు పెద్దెత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. బంగారం, టెంకాయలు, కోళ్లు, మేకలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర ప్రాంగణం జనంతో కిక్కిరిసి పోగా తల్లుల దర్శనం కొరకు భారీ క్యూ కట్టారు. ఇరుకైన క్యూలైన్ల కారణంగా లైన్‌లో నిలుచున్న పిల్లలు, వృద్దులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. భక్తుల రద్దీని నియంత్రించేందుకు గద్దెల వద్ద స్వయంగా గూడూరు సిఐ విధులు నిర్వహించాల్సి వచ్చింది. వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు తల్లులను దర్శించుకున్నారు. మధ్యాహ్న సమయంలో పూజారులు సాంప్రదాయ రీతిలో వనదేవతలకు బోనాలు సమర్పించారు. ఆ సమయంలో జాతర ప్రాంగణమంతా భక్తుల పూనకాలతో ఊగిపోయింది. తల్లుల దర్శనం తర్వాత గద్దెల ప్రాంగణానికి చుట్టూ ఉన్న అటవీ ప్రాంతంలో చెట్ల నీడన భక్తులు వంటవార్పు చేసుకొని సరదాగా భోజనాలు చేసి వెళ్లిపోవడం కనిపించింది. కాగా శుక్రవారం డిసిహెచ్ఓ చింత రమేష్, డిఎస్పీ తిరుపతిరావులు వనదేవతలను దర్శించుకున్నారు. జాతర ప్రాంగణం జాతీయ రహదారి పక్కనే ఉండడంతో రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు నానా తంటాలు పడాల్సి వచ్చింది. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు జాతరకు వచ్చే వాహనాలను పార్కింగ్ స్థలాలకు మళ్లిస్తూ అటు మహబూబాబాద్ ఇటు గూడూరు వైపు నేరుగా వెళ్లే వాహనాలకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పంపించేందుకు తిప్పలు పడ్డారు. మేడారం జాతరకు వెళ్లే వారు, జాతర నుండి తిరిగి వచ్చే వారు కూడా తమ వాహనాల్లో ఇదే మార్గంలో ప్రయాణిస్తుండడం వల్ల వట్టెవాగు జాతర వద్ద జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తింది. ఇదిలా ఉండగా తహసిల్దార్ నాగభవాని, డిటి కోమల కూడా శుక్రవారం జాతర కార్యక్రమాల్లో పాల్గొన్నారు.










## గబ్బిలాలమడగు జాతరలో భక్తుల సందడి

*గూడూరు, జనవరి 30, ప్రభాతవార్త*

మేడారం సమ్మక్క సారాలమ్మ మహాజాతరకు అనుబంధంగా మండలంలోని ఏపూరు శివారులోని పాకాలవాగు ఒడ్డున నిర్వహిస్తున్న గబ్బిలాలమడుగు జాతరలో కూడా మూడు రోజులుగా భక్తుల సందడి



కొనసాగుతున్నది. ఇక్కడ కూడా ఈనెల 28 నుండి జాతర ప్రారంభం కాగా తొలిరోజు మచ్చర్ల నుండి పగిడిద్దరాజు, బొల్లెపెల్లి నుండి సారాలమ్మ తల్లిని గద్దెలకు తరలించగా ఆ తెల్లవారి 29న కుచ్చులగుట్ట నుండి సమ్మక్కతల్లిని గద్దెకు తరలించారు. దీంతో గద్దెలపై పూర్తిస్థాయిలో కొలువుదీరి ఉన్న వనదేవతలను దర్శించుకునేందుకు శుక్రవారం ఈ జాతర ప్రాంగణానికి భక్తులు తరలివచ్చారు. ఒకవైపు భక్తుల దర్శన ప్రక్రియ కొనసాగుతుండగానే మరో పక్క తల్లులకు పూజారులు, వడ్డెలు బోనాలు సమర్పించారు. కాగా ఈనెల 31న దేవతలను తిరిగి వనప్రవేశం చేయించనున్నట్లు జాతర నిర్వాహణ కమిటీ సభ్యులు తెలిపారు.

## గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ క్రీడా పోటీలు.

### మండల కేంద్రమైన ఏన్కూరులో మండల స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం.

### మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ.

*ఏన్కూరు,జనవరి 30, ప్రభాత వార్త :*

గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి భాగ్యశ్రీ తెలిపారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని తెలంగాణ రాష్ట్రగురు కుల బాలుర పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న సెకండ్ ఎడిషన్ సీఎం కప్ 2025..2026 క్రీడా పోటీల లో భాగంగా..మండల స్థాయి క్రీడా పోటీలను భాగ్యశ్రీ ప్రారంభించారు.ముం దుగా జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు.అనంతరం తెలంగాణరాష్ట్ర గురుకుల బాలుర పాఠశాలలో వాలీబాల్..ఖోఖో..కబడ్డీ..అథ్లెటిక్స్ పోటీలను ఎంపీడీవో భాగ్యశ్రీ.. తహసిల్దార్ శేషగిరిరావు..మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి..తదితరులు క్రీడలను ప్రారంభించారు.క్రీడాకారులను అధికారులు.. ప్రధానోపాధ్యాయులు..పరిచయం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో భాగ్యశ్రీ మాట్లాడుతూ...పల్లెలోని యువత..విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని..దీనివలన శారీరక దృఢత్వంతో పాటు..వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు.అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి..ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎ దగవచ్చు అని ఆమె అన్నా రు.సీఎం కప్ క్రీడల ద్వారా ప్రభుత్వం యువతకు విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందని ఆ మె అన్నారు.మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారని..అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్రస్థాయిలో అవకాశం కల్పిస్తారని ఆమె వెల్లడించారు.గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం క ప్ చక్కటి వేదిక అవుతుందని కావున సద్వినియోగం చేసుకుని సత్తాచాటా లని ఆమె పిలుపునిచ్చారు.క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యమవుతుంద ని..ఆటలలో గెలుపు ఓటములు సహజమని..క్రీడా స్ఫూర్తితో ఆటలాడాలని క్రీడాకారులకు సూచించారు.ఈ పోటీలు ఈరోజు..మరియు రేపు..రెండు రో జులు పాటు నిర్వహించడం జరుగుతుందని ఆమె అన్నారు.అదే విధంగా మండల తహసి ల్దార్ శేషగిరిరావు..మండల విద్యాశాఖ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత..విద్యార్థులలో క్రీడా ప్రతిభకు అపార అవకా శాలు ఉన్నాయని అన్నారు.విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుం డా..ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని వారు సూ చించారు.క్రీడల ద్వారా క్రమశి క్షణ..సహనం..జట్టు భావన పెంపొందితాయని వారు అన్నారు.విద్య తో పాటు క్రీడలు సమానంగా అభివృద్ధి చెందాల్సిన అ వసరం ఉందని..క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తె లిపారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని యువత..విద్యార్థులు స ద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.క్రీడా పోటీలతో గురుకుల బాలు రు పాఠశాల ప్రాంగణం అంత ఉత్సవాభరిత వాతావరణంలో కళకళలాడు తూ క్రీడా సంబరాలకు నిలయంగా మారిందని వారు అన్నారు. ఈకార్యక్రమం లో కన్వీనర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్,గురు కుల బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ వేము రాజు,బాలికల హైస్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ నాయక్,పీ ఈటీలు వి.రమేష్,శా రద,బి.రమేష్,శోభన్,నరసయ్య,వీ రన్న,వీర,సునీల్,ఉ పాధ్యాయులు,గ్రామపంచాయతీ కార్యదర్శులు,తదిత రులు పాల్గొన్నారు.





## ఏన్కూరు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి.

### గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన విలేఖరులు

*ఏన్కూరు, జనవరి 30, ప్రభాతవార్త :*

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు..ఉ పాధ్యాయులు..విలేఖరులు ఘన నివాళి అర్పించారు.మండల కేంద్రమైన ఏ నుకూరులో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పుర స్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న విగ్రహానికి పాలాభిషే కం చేసి..పూలమాలలు వేసి విలేఖరులు ఘనంగా నివాళులర్పించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ధీరావత్ సందీప్ నాయక్ నేతృత్వంలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో విలేఖరులు..నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా మాజీ ఎం పీటీసీ మేడా ధర్మారావు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.వి.ఎ న్.ఎ వాసవి దేవి మాట్లాడుతూ...మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం చే సిన పోరాటాలను ఆమె గుర్తు చేశారు.మహాత్మా గాంధీజీ బోధించిన సత్యం.. అహింస..సేవా భావాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని..ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆమె పిలుపునిచ్చారు.త న చివరి శ్వాస వరకు సత్యానికే అంకితమైన జీవితాన్నిగడిపిన మహనీయు డు అని నేడు జాతిపిత వర్ధంతి సందర్భంగా ఆయనకు మనస్ఫూర్తిగా నివా ళులు అర్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు కంభం పాటి శ్రీనివాసరావు,కూరాకుల రామారావు,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బాల బ త్తు ల శివకుమార్,ప్రధాన కార్యదర్శి బి.గోపికృష్ణ,ఇ.అశోక్ రెడ్డి,బి.రమేష్,ఠా గూర్,డి.రాము,నరసింహారావు,కే.చంద్రశేఖర్,ఉపాధ్యాయులు రాఘవరావు, నరసింహారావు,పుల్లయ్య,కస్తూరి,సులోచన,శ్రీరామ్ మూర్తి,భీమ్ సింగ్,రాం బాబు,సేవియా,తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో సింగరేణి మైన్స్ రెస్క్యూ సర్వీస్ సిబ్బంది తక్షణ సేవలు

**మంగపేట జనవరి30 ప్రభాతవార్త.**

శ్రీ సమ్మక్క సారలమ్మ వానదేవతల దర్శనం కోసం ఇతర దేశాలు, రాష్ట్రాలు, జిల్లాల నుండి వచ్చే భక్తులు మొక్కులు చెల్లించుకునే క్రమంలో భక్తులు బెల్లాన్ని గద్దెల మీదకు విసిరే క్రమంలో అక్కడ ఉన్న సిబ్బందికి, భక్తులకు గాయాలు అయిన సందర్భంలో సింగరేణి మైన్స్ రెస్క్యూ సర్వీస్ సిబ్బంది తక్షణ సేవలు అందిస్తున్నారు, మూడు షిఫ్టులు ప్రతి షిఫ్ట్ కు 12, మంది చొప్పున నిత్యం అందుబాటులో ఉంటూ, సేవలు అందిస్తున్నారు, ఈ రోజు గాయపడిన భక్తులు కార్తీక, సాంబయ్య , బాబూరావు , దివ్య లక్ష్మీ ్మ మహేష్, తదితరులు అలాగే జాతర ప్రారంభం అయినప్పటి ఇప్పటి వరకు సుమారు



(386) మందికి ప్రథమ చికిత్సలు చేసి అవసరమున్న వారిని ఆస్పత్రికి తరలించడం జరిగింది, ఈరోజు సింగరేణి సిబ్బంది ప్రసన్న కుమార్, శ్రావణ్, షణ్ముఖ, ఏక నాథ్, శ్రీనివాస్, స్వామి, తదితరులు ఉన్నారు. పోలీస్, కేంద్ర పోలీస్ బృందం, సింగరేణి రిస్కు సర్వీసెస్ రిస్కు టీం, దేవాదాయ, ఎన్ఎస్ఎస్, రెవెన్యూ, ఫారెస్ట్, ఫైర్, మెడికల్, వాటర్ సప్లై, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఇతర అన్ని విభాగాలు, జోనల్ అధికారులు, సెక్టరల్ అధికారులు, అసిస్టెంట్ సెక్టార్ సిబ్బంది, ప్రోటోకాల్ బృందం, ఆదివాసి గిరిజన, అభ్యుదయ సంఘం, శ్రీ సమ్మక్క సారలమ్మ పగిడిద్ద రాజు, గోవిందరాజుల పూజారులు, భక్తులకు అందిస్తున్న సేవలలో ప్రధాన భూమిక పోషిస్తున్నారు, అదే విధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భక్తులకు ఎప్పటికప్పుడు వేగంగా స్పష్టమైన సమాచారం అందిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంచే పై నుండి భక్తుల దర్శనాలను గమనిస్తూ మైక్ లో అనౌన్స్మెంట్ చేస్తూ భక్తులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.





## టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణకుఇండియా టైక్వాండో " గాలా అవార్డ్స్

**కాజీపేట జనవరి 30 (ప్రభాతవార్త)**




ఇండియా టైక్వాండో గాలా అవార్డ్స్ 202526 జరిగిన కార్యక్రమంలో తెలంగాణకు బలమైన మద్దతును ప్రకటించిన వరల్డ్ టైక్వాండో, న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక హయత్ రీజెన్సీలో జరిగిన ఇండియా టైక్వాండో ఆర్గనైజేషన్ గాలా అవార్డ్స్ 202526లో, వరల్డ్ టైక్వాండో జనరల్ సెక్రటరీ, జియోగ్‌కాంగ్ సియో, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, మీర్ వహాజ్ అలీ ఖాన్ కు ప్రకటించారు. ఈ సంభాషణ తెలంగాణ టైక్వాండో అసోసియేషన్‌కు ప్రపంచ టైక్వాండో యొక్క నిరంతర మద్దతు, గుర్తింపును, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడను అభివృద్ధి చేయడంలో ప్రతిభను పెంపొందించడంలో దాని ప్రయత్నాలను ప్రత్యేకంగా చూపడం చేశారు. టైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ గర్వకారణమైన మైలురాయిగా నిలుస్తుంది ప్రపంచ టైక్వాండో వేదికపై తెలంగాణ టైక్వాండో అసోసియేషన్‌కు పెరుగుతున్న అభివృద్ధిని, గుర్తింపును, ఆదరణ లభిస్తుందని తెలియజేశారు.

## అమ్మా.. అందుబాటులోనే ఉన్నా..!

### తల్లుల జాతరలో విధులు నిర్వహిస్తూ మరో తల్లికి చేయూత

### ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ సమయ స్ఫూర్తి అభినందనీయం

**వరంగల్ క్రైం జనవరి 30 ప్రభాతవార్త**




అటు బందోబస్తు నిర్వహిస్తూనే మరో వైపు సామాజిక భాధ్యత పంచుకున్న మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ సమయ స్ఫూర్తి అభినదించ కుండా ఉండలేక పోయారు అమ్మవారి జాతరకు వచ్చిన భక్తులు. అమ్మవారిపేట జాతర నందు సుమారు 80 సంవత్సరాల వృద్దురాలు కుమారుడితో వచ్చి సమ్మక్క సారాలమ్మ దర్శనం చేసుకున్నారు. తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్లడం కోసం బైక్ ఎక్కడానికి ప్రయత్నించినా వయోబారం వలన ఎక్కలేక ఇబ్బందికి గురైంది. పక్కనే ఉన్న ఇసన్స్పెక్టర్ కిషన్ వారి దగ్గరికి వెళ్లి ఆమెను అమాంతం చేతుల్లోకి ఎత్తుకుని బైక్ మీద జాగ్రత్తగా కూర్చోబెట్టి సాగనంపాడు. జరుగుతున్న దృశ్యం చూసిన స్థానిక భక్తులు ఇన్స్పెక్టర్ కు అభినందనలు తెలిపారు.

## వన దేవతలను దర్శించుకున్న ప్రముకులు

**మంగపేట జనవరి30, ప్రభాతవార్త**



మేడారం మహా జాతరకు ప్రముఖులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సమ్మక్క సారలమ్మ లను దర్శించుకున్న ప్రముఖులు. శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పలు ప్రముఖులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయసీతక్క కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మ వర్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీ బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ మేడారం జాతరను సందర్శించి అమ్మవారు దర్శనం చేసుకున్నారు. పొలిటికల్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురాం, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అమ్మ వార్లకు మొక్కులు చెల్లించారు. బ్రిటీష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ వుమెన్ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ కు గద్దల వద్ద జరిగిన నూతన కట్టడాలు అభివృద్ధి గురించి అందులోని విశేషాలు గురించి మంత్రి సీతక్క వివరించారు.



## ముగిసిన నామినేషన్ల పర్వం

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాత వార్త :**

మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ల పర్వం శుక్రవారం ముగిసాయి. మూడు రోజుల నామినేషన్ ల ప్రక్రియ మొదటి రెండు రోజులు మందకోడిగా సాగిన మూడవ రోజు భారీగా అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేశారు. ఆయా పార్టీ ల నుండి మొత్తంగా 362 నామినేషన్ లు దాఖలైయాయి. కాగా 20వ వార్డు నుండి బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కుమార్తె తేజశ్విని నామినేషన్ దాఖలు చేయడం తో మున్సిపల్ ఎన్నికలు రసవత్తరంగా సాగనున్నాయి.

## స్థానికుడిని ఆశీర్వదించాలి

**తొర్రూరు జనవరి 30 ప్రభాతవార్త**



స్థానికులను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రజల కష్టసుఖాల్లో తోడుంటామని బీఆర్ఎస్ 1వ వార్డు అభ్యర్థి భూసాని జయమ్మ ఉప్పలయ్య అన్నారు. బీఆర్ఎస్ 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భూసాని ఉప్పలయ్య మద్దతు దారులతో భారీ ర్యాలీ నిర్వహించి శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మునిసిపాలిటీ నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలోని 1వ వార్డ్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నిత్యం ప్రజల్లో ఉండి పనిచేసే తమకు వార్డు ప్రజల మద్దతు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డుతో సంబంధం లేని వారు, వార్డు ప్రజల బాధలు పట్టించుకోని వారు ఓట్ల కోసం ఆరాటపడుతున్నారని, ఓట్ల కోసమే వచ్చే ఆ నాయకుల మాటలు నమ్మవద్దని సూచించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో 1 వార్డులో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. తనకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు భూసాని నాగేష్, వార్డు ఇన్చార్జిలు వై. సుందర్, నల్ల నాగిరెడ్డి, బుర్రి మురళి, నాయకులు భూసాని సురేష్, బొబ్బిలి లోకేష్, భూసాని మురళి, రావుల పాపయ్య, సర్గం శీను, వెంకన్న ,అరుణ్ తదితరు పాల్గొన్నారు.

## కుటుంబానికి చేయూత నిచ్చిన సహయోగ్ ఫౌండేషన్

**కొత్తగూడ జనవరి 30 ప్రభాతవార్త :**



కోనాపురం గ్రామానికి చెందిన చలమల్ల గోపాల్ రెడ్డి ఇటీవల గుండె పోటు తో మృతి చెందాడంతో భార్య నవ్య ఇద్దరు ఆడ పిల్లలు నిఖిత, హాని వారి కుటుంబం నిరుపేద కుటుంబ్నం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు తీవ్రంగా ఉండటంతో, సహాయోగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నన్నూబోతుల లింగన్న, బండి రంజిత్ కలిసి వారి కుటుంబంనికి రూ.5,000 ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. సహాయోగ్ ఫౌండేషన్‌లో సభ్యులైన బండి రంజిత్, నన్నూబోతుల లింగన్న, ఇద్దరు కలిసి చూపిన మానవత్వం నిజంగా అభినందనీయం కష్టంలో ఉన్న కుటుంబానికి చేయి అందించిన వీరి ఇద్దరి సహాయం వారికి పెద్ద ధైర్యాన్ని నింపిందన్నారు.